


# విభారే
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం | 18-06-2023 | సంపుటి : 04 | సంచిక : 254 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## జగనన్న ఆణిముత్యాలకు ఎమ్మెల్యే గంగుల సత్కారం



ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్ 17విభారె న్యూస్:- జగనన్న ఆణిముత్యలు కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా 10వ తరగతి ఉత్తర్ణులైన విద్యార్ధిని, విద్యార్ధులకు మొదటి బహుమతి ఏర్రం.పవిత్ర(దొర్నిపాడు)573 మార్కులు,రెండవ బహుమతి తలసాని జ్యోతి (దోర్నిపాడు) 565,రెండవ బహుమతి అల్లాడి నందిని 565 మార్కులు,మూడవ బహుమతి కే. సోని (ఆళ్ళగడ్డ)563 మార్కులు,వి. అల్లాహ్ బకష్ (ఆళ్ళగడ్డ)563 మార్కులు.ఇంటర్ నందు ఉత్తీర్ణులైన విద్యార్థినీ,విద్యార్ధులకు యల్.త్రివేణి బైపీసీ(ఆళ్లగడ్డ)958 మార్కులు,బి.బాలకృష్ణ హెచ్ ఈ సి(ఆళ్లగడ్డ)575 మార్కులు,సి.ప్రవీణ్ సిఈసి (రుద్రవరం)927 మార్కులు, టి.యమున ఎంపీసీ(ఆళ్ళగడ్డ)953 మార్కులు సాధించిన విద్యార్దిని,విద్యార్థులకు,వారి తల్లి,దండ్రులకు,వారిని ఉన్నతంగా తీర్చిదిద్ది ఇంత మంచి మార్కులు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులకు ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి చేతులమీదుగా సన్మానం జరిగింది.విద్యార్దిని,విద్యార్దులకు నగదు బహుమతి ప్రధానం, ప్రశంశా పత్రాలతో సన్మానించడం జరిగింది..అనంతరం పైనన్కాల్ విద్యార్థిని,విద్యార్దులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గంగుల నాని.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, ఆళ్ళగడ్డ మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ , సిరివెళ్ల ఎంపీపీ వసీం,దొర్నిపాడు ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి,ఎంఈఓ శోభవివేకావతి మరియు పలువురు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు కళాశాలయాజమాన్యం,విద్యార్దిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## జాతీయస్థాయి యంగ్ మూడో పోటీలలో ఆళ్లగడ్డ విద్యార్థుల ప్రతిభ



ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్ 17 విభారె న్యూస్:-ఆళ్లగడ్డ లోని వైపిపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గోవా రాష్ట్రంలో ఈనెల 10,11 తేదీలలో జరిగిన జాతీయస్థాయి యంగ్ మూడో పోటీలలో పాల్గొన్నారు.ఈ పోటీలలో 9వ తరగతి విద్యార్థిని శిరిజాక్షి గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల హెచ్ఎం వెంకటరామిరెడ్డి శనివారం తెలిపారు.అస్మిత,శ్రీలక్ష్మి అనే విద్యార్థినులు ద్వితీయ స్థానంలో వెండి పథకాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ ను,మాస్టర్ ఓబులేసును హెచ్ఎం అభినందించారు.

# న్యాయ వ్యవస్థ చట్టాలు చేయలేదు: వెంకయ్యనాయుడు



దిల్లీ: చట్టాల రూపకల్పనలో పార్లమెంట్, శాసనసభల ప్రాముఖ్యతను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నొక్కి చెప్పారు. ఈ ప్రక్రియలో న్యాయవ్యవస్థ పాత్ర లేదని అన్నారు. జాతీయస్థాయి శాసనకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థ చట్టాలను చేయలేదని తెలిపారు. శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థల పాత్రలను భారత రాజ్యాంగం స్పష్టంగా నిర్వచించిందని చెప్పారు. అందువల్ల తామే అత్యున్నతమని భావించి ఆయా వ్యవస్థలు తమ పరిమితులను అధిగమించకూడదని ఆయన వ్యాఖ్యానించారు."శాసనం చేసే అధికారాలు పూర్తిగా శాసనసభలకు మాత్రమే ఉన్నాయి. శాసన వ్యవస్థ చేసిన చట్టాలు రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఉన్నాయో, లేదో?న్యాయస్థానాలు నిర్ణయిస్తాయి. అంతేగానీ, న్యాయస్థానాలు చట్టం చేయలేవు. శాసనసభలు చట్టం చేస్తే, కార్యనిర్వాహక వ్యవస్థ దానిని అమలు చేస్తుంది. ఈ క్రమంలో ఎవరైనా తమ పరిధి దాటితే వాళ్లు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు." అని వెంకయ్యనాయుడు అన్నారు. పార్లమెంట్ చట్టం చేసేంత వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్లు, ఎన్నికల కమిషనర్ల నియామక అంశంపై ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో రాజ్యాంగబద్ధమైన అధికారాల విభజనపై వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో వెంకయ్యనాయుడి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.పార్లమెంట్, శాసనసభల్లో పదేపదే అంతరాయాలు ఏర్పడటంపైనా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు తమ శాసనసభ్యులకు ప్రవర్తనా నియమావళిని రూపొందించాలని సూచించారు. శాసనసభలు, పార్లమెంట్‌లో వికృతంగా ప్రవర్తించడం, పేపర్లు చించివేయడం, మైకులు పగలగొట్టడం లాంటివి చేయకుండా చూసుకోవాలని కోరారు. "సభలో ప్రతిపక్షం ఉండకూడదని నేను చెప్పను. సభ్యులకు భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. వారి మధ్య విభేదాలు ఉండొచ్చు. వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. వాస్తవానికి నిరసనలు, విభేదాలు, సమ్మతి-అసమ్మతి, వాదనలు ఇవన్నీ ప్రజాస్వామ్య లక్షణాలు" అని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.

## జల వనరుల నిర్వహణలో ఏపీకి మూడో స్థానం



ఢిల్లీ:జల వనరుల నిర్వహణలో దేశంలో మూడో ఉత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. నీటి నిర్వహణ, సంరక్షణలో రాష్ట్రంలోని చాగలమర్రి కస్తూర్బా పాఠశాలకు రెండవ బహుమతి దక్కింది.నాలుగో జాతీయ నీటి అవార్డుల ప్రదానోత్సవం ఈ రోజు ఢిల్లీలో జరిగింది. అవార్డులను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కఢ్ ప్రదానం చేశారు. ఏపీ తరపున జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ ఈ అవార్డులను అందుకున్నారు.ఇక జల వనరుల నిర్వహణలో ఉత్తమ రాష్ట్రంగా మొదటి బహుమతి మధ్యప్రదేశ్ అందుకుంది. ఉత్తమ జిల్లాల్లో తెలంగాణాలోని అదిలాబాద్ జిల్లాకు మూడవ అవార్డ్ గెలుచుకుంది. గ్రామపంచాయతీ కేటగిరీలో దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాథపురం గ్రామానికి అవార్డ్ దక్కింది.హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీకి రెండవ అవార్డ్ దక్కించుకోగా..ఉత్తమ పరిశ్రమగా తిరుపతిలోని సీసీఐ ఇండియా లిమిటెడ్‌కు మూడవ బహుమతి వచ్చింది. ఉత్తమ స్వచ్ఛంద సంస్థల విభాగంలో అనంతపురం ఏషియన్ ప్రాటేర్నాకు ప్రత్యేక అవార్డ్ దక్కింది.

## 'పవన్‌కు కావాల్సింది చంద్రబాబే.. జనసేన కార్యకర్తలు కాదు'



అమరావతి: సీఎం జగన్ అంటే పవన్, చంద్రబాబు వణికిపోతున్నారని కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు అన్నారు. శనివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబు ముఖంలో ఆనందం కోసమే పవన్ పోరాటమని, సీఎం జగన్‌కు ప్రజల్లో ఆదరణ చూసి పవన్ తట్టుకోలేకపోతున్నారని ఆయన అన్నారు."పవన్‌కు కావాల్సింది చంద్రబాబే..జనసేన కార్యకర్తలు కాదు.. పవన్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకేం అర్థం కావడం లేదు. పేదల సంక్షేమం కోసం సీఎం జగన్ లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారు. చంద్రబాబు చేసిన మోసాలు పవన్‌కు కనిపించలేదా?. జనసేన పార్టీకి ఓ సిద్ధాంతం, విధానమంటూ ఏమీ లేవు. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయి.. హైదరాబాద్ నుంచి విజయవాడ పారిపోయివచ్చారు" అంటూ అడపా శేషు మండిపడ్డారు.

## తెలుగు రాష్ట్రాల్లో మరో రెండ్రోజులు తీవ్ర వడగాలులు..!

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో హీట్ వేవ్ పరిస్థితులు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 478 మండలాల్లో వడగాలులు వీస్తున్నాయి. పార్వతీపురం మన్యంలో 44.87 డిగ్రీలు, విజయనగరంలో 44, అనకాపల్లిలో 43.9, అల్లూరిలో 42.7, తూర్పుగోదావరిలో 42.5, ఏలూరులో 42.2, ఎన్టీఆర్‌లో 41.9, విశాఖపట్నంలో 41.3, గుంటూరులో 41, బాపట్లలో 41, పలనాడులో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని అమరావతి వాతావరణ కేంద్రం ఓ ప్రకటనలో పేర్కొంది.మరో రెండ్రోజుల పాటు కోస్తాంధ్రలో వేడి గాలులు కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రేపటి నుంచి రాయలసీమ జిల్లాల్లో వేడిమి వాతావరణ పరిస్థితులు తగ్గే సూచనలు ఉన్నట్లు పేర్కొంది.ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకూ రాయలసీమ, కర్ణాటక, తమిళనాడు, కేరళలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు ఏపీలోని శ్రీహరికోట, పుట్టపర్తి, కర్ణాటకలోని రత్నగిరి, కొప్పాల్ వరకూ విస్తరించి ఉన్నాయని వెల్లడించింది. ఈనెల 18 నుంచి నైరుతి పవనాలు ఇతర ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. దీంతో రాయలసీమ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

తెలంగాణలోనూ తీవ్ర వడగాలులు..

తెలంగాణలో ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అదే విధంగా కుమురం భీం, నిర్మల్, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీచే అవకాశాలున్నాయని తెలిపింది. రాగల 3 రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సంచాలకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



## మద్యం అమ్మకాలు నియంత్రించి జగన్ బ్రాండ్లను తరిమికొడతాం: లోకేశ్



నెల్లూరు: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 129వ రోజుకి చేరింది. శనివారం నెల్లూరు జిల్లా కలువాయి మండలంలో పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా యానాదులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. యానాదులు జీవితమంతా కష్టపడుతూనే ఉంటారని ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపా ప్రభుత్వంలో వారికోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తు చేశారు.వైకాపా అధికారంలోకి రాగానే యానాదుల సంక్షేమ పథకాలను నిలిపివేసిందని లోకేశ్ దుయ్యబట్టారు. తెదేపా అధికారంలోకి వస్తే యానాదులకు ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. వైకాపా ప్రభుత్వం లాక్కొన్న భూములను తిరిగి ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే రోడ్లు వేస్తామని చెప్పారు. యానాదుల కోసం కమ్యూనిటీ భవనాలు కట్టిస్తామని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.వైకాపా పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, కరెంట్ ఛార్జీలు పెరిగాయని మండిపడ్డారు. పేదరికం లేని సమాజం తీసుకురావాలంటే అభివృద్ధి, సంక్షేమం అవసరమన్నారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వాలనే పథకం అమలు చేసేందుకు గతంలో ఏర్పాట్లు చేశామని.. ఈలోపే ప్రభుత్వం మారిందన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శ్మశానాల అవసరం ఉందని అడుగుతున్నారన్నారు. తెదేపా హయాంలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, అనేక సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు నియంత్రించి.. జగన్ బ్రాండ్లను తరిమి కొడతామన్నారు.

## ఎర్రగుంట్ల టీడీపీ నాయకులతో భూమిరెడ్డి భేటీ





ఆళ్ళగడ్డ తాలుకా సిరివెళ్ల జూన్ 17విభారె న్యూస్:-శిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల గ్రామంలో శనివారం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కుమారుడు టిడిపి యువ నాయకుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన టిడిపి కార్యాలయంలో పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఎర్రగుంట్ల గ్రామం ఎంపీటీసీ కమతం జయరాంరెడ్డి నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శీలం లక్ష్మీప్రసాద్ ఆళ్లగడ్డ తాలూకా తెలుగు యువత ఉపాధ్యక్షుడు కమతం రాజశేఖర్ రెడ్డి,గుబగుండం సర్పంచ్ మట్ట ఉపేంద్ర రెడ్డి,జాకీర్ హుస్సేన్, లింగమయ్య, రాము నారాయణ కిషోర్ పాల్గొన్నారు.

# సంపాదకీయం

ఆదివారం 18-06-2023

## ప్రజల్లో నివురుగప్పిన ఆందోళన !

ప్రధాని మోడీ తొమ్మిదేళ్లుగా దేశం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు ఊరట కలిగించేలా లేవు. అంతేగాకుండా వివాదాస్పద నిర్ణయాలతో ప్రజల్లో లేని ఆందోళన కలిగిస్తున్నారు. అలాగే నిరుద్యోగ సమస్యను పరిష్కరించే ప్రయత్నాలు ఏనాడు చేయలేదు. ప్రభుత్వరంగ సంస్థలను అనుయాయులకు తెగనమ్మడంతో ఉన్న ఉపాధి,ఉద్యోగావకాశాలు పోయాయి. అయినా కళ్లు తెరవని మోడీ తను అనుకున్న రీతిలోనే ముందుకు సాగుతున్నారు. దేశ ప్రయోజనాలు, ప్రజల ప్రయోజనాలపై ఏనాడూ చర్చించకుండా తొమ్మిదేళ్ల పాలనపై ప్రకటనలతో సొంత డబ్బా కొట్టుకుంటున్నారు. కేంద్రమంత్రులు రాష్ట్రాలు తిరుగుతూమోడీ తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన అభివృద్ది అంటూ ఘనత చాటుకుంటున్నారు. దీనికి ఎక్కడా ప్రజా స్పందన కానరావడం లేదు. అమిత్ షా లాంటి వారు వచ్చిపోతున్నా..ప్రజల్లో స్పందన కానరావడం లేదు. అయినా ప్రజల్లో ఉన్న నైరాశ్యాన్ని గుర్తించి పార్టీలో, ప్రభుత్వంలో చర్చించడం లేదు. జిఎస్టీతో భారీగా వసూళ్లు దండుకుంటున్నారు. గ్యాస్, పెట్రో ధరలతో దోచుకుంటున్నాయి. అయినా నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాల కల్పనలో శ్రద్ధ చూపడం లేదు. సైనిక నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై దేశవ్యాప్తంగా గతేడాది ఆందోళనలు కొనసాగాయి. అయినా పట్టించుకోలేదు. పలు రాష్ట్రాల్లో నిరుద్యోగులు ఆందోళనలు జరుగుతున్నా..నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఖాళీల భర్తీకి కంటి తుడుపుగా రాబోయే పద్దెనిమిది మాసాల్లో 10 లక్షల ఉద్యోగాలు భర్తీచేయబోతున్నట్టు ప్రధానమంత్రి కార్యాలయం గతేడాది ప్రకిటించినా..ఎలాంటి నియామకాలు చేశారో తెలియదు. ప్రభుత్వరంగంలో ఉన్న వివిధ ఖాళీల గురించి మోదీని విపక్షాలు అడపాదడపా ప్రశ్నిస్తున్నా పెద్దగా స్పందిలేదు. నిరుద్యోగ సమస్యపై ఎక్కడా చర్చించడం లేదు. జాబ్ కాలెండర్ ప్రకటించాలని, ఎన్నికలతో, రాజకీయాలతో సంబంధం లేకుండా అది ఏటా విధిగా అమలవుతూ ఖాళీ అయిన ఉద్యోగాలను భర్తీచేస్తూ పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.అందుకే నిరుద్యో సమస్యపై విపక్షాలు అదేపనిగా విమర్శలు చేస్తున్నాయి. తొమ్మిదేళ్ళ క్రితం మోడీ తన ఎన్నికల ప్రచారంలో ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తున్నాయి. ఇంకా యువతను,దేశప్రజలను మభ్యపెట్టడం కుదరదని బిజెపి శ్రేణులు గుర్తిస్తే మంచిది. దేశంలో నిరుద్యోగం ఏడుశాతానికి దగ్గరగా ఉంటూ, లక్షలాదిమంది మహిళలు ఉపాధికి దూరమైపోతున్న స్థితి నేడు దేశంలో ఉంది. గత ఏడాదితో పోల్చితే నిరుద్యోగం రెట్టింపయింది. కరోనాతో ఉపాధి, ఉద్యోగ రంగాలు దెబ్బతిన్నాయి. కార్పోరేట్ల ఆదాయం మాత్రం రెట్టింపయ్యింది. రోడ్డున పడ్డ వారి కోసం ఆలోచన చేయడం లో ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. ఏటా కోటిన్నరమంది శ్రమచేయగల వయసులోకి అడుగిడు తుంటే, యాభైలక్షల మంది శ్రామికులుగా మారుతున్నారు. ఆర్థికవ్యవస్థ మొత్తంగా కార్పొరేట్లకు అనుకూలం గా మారిపోవడంతో, చట్టాలు వారి చుట్టాలుగా తయారవుతూండటంతో శ్రమకు తగిన ఫలితం దక్కని ఉద్యోగాలే ఇప్పుడు ఎక్కువైనాయి. కార్పొరేట్ల నుంచి స్టార్టప్పుల వరకూ ఒకచేత్తో ఇచ్చినట్టే ఇచ్చి, మరో చేత్తో లాక్కుంటున్నాయి. పెద్దనోట్ల రద్దు నిర్ణయం పేదల ఉపాధిని పెద్దగా దెబ్బతీసింది. ఇది చాలదన్నట్లు ఇటీవల ఉన్న 2వేల నోట్లను రద్దు చేశారు. నగదులావాదేవీలను తగ్గించడం, నల్ల డబ్బును, ఉగ్ర డబ్బును నిరోధించడం వంటి మాటలు చెప్పి తీసుకున్న ఈ నిర్ణయం అంతిమంగా ఏ ఫలితమూ ఇవ్వలేదని అనతి కాలంలోనే తేలిపోయింది. కనీసం 20లక్షల మంది ఉపాధికోల్పోయారని, అసంఘటితరంగం చావుదెబ్బ తిన్నదని ఆర్థిక నిపుణులు తేల్చేశారు. ఆ తరువాత కోట్ల ఉద్యోగాల లెక్కలు పక్కకు పోయి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ఐదేళ్ళలో 60లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటించారు. కరోనా మిగల్చిన విషాదాలు, విధ్వంసాలతో పాటు మనం చేజేతులా చేసిన పాపాలను సరిదిద్దుకోవాలంటే, ఉద్యోగ ఉపాధి కల్పనలు వాస్తవాల ప్రాతిపదికన జరగాలి. ఒకపక్కన ఉక్రెయిన్ యుద్ధం, మరోపక్కన మహమ్మారి, అధిక ద్రవ్యోల్బణం, పెరుగుతున్న ధరలు సామాన్యుడిని కుదిపేస్తు న్నాయి. రిజర్వుబ్యాంకు క్షేత్రస్థాయి పరిస్థితుల ఆధారంగా, నిపుణుల సూచనలతో, ఎన్నికల ప్రయోజనా లతో నిమిత్తం లేకుండా ప్రణాళికా బద్ధంగా ఉద్యోగ ఉపాధి కల్పన జరిగిపోవాలి. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక అలా జరగడం లేదు. ప్రచారార్భాటాలే తప్ప ఎక్కడా ప్రయోజనాలు కానరావడం లేదు. దేశంలో పరిస్థితులను చర్చించేందుకు మోడీ ఎప్పుడూ సిద్దంగా లేరు. పార్లమెంటులో సైతం ప్రజల సమస్యలు కావచ్చు, సాగు చట్టాలు కావచ్చు చర్చించడానికి సిద్దంగా లేరని తేలిపోయింది. మోడీ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలకు ప్రజలు మూల్యం చెల్లించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా మోడీ తొమ్మిదేళ్ల పాలనపై డబ్బా కొట్టుకుంటున్నారు. దేశంలో ఆహారధాన్యాలు ఉత్పత్తి పెరుగుతున్నా..రైతులకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. అలాగే సామాన్యులకు అందుబాటులో తిండిగింజలు దక్కడం లేదు. దీనికి లోపం ఎక్కడో గుర్తించడం లేదు. నిత్యం వాడే మందుల ధరలు విపరీతంగగా పెరిగాయి. ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీ పెరిగింది. టెస్టుల పేరుతో ప్రజల జేబులు గుల్ల చేసి వారిని నడిబజారులో పడేలా చేస్తున్నారు. ఇవేవీ ప్రభుత్వాలు తమ పరిధిలో లేవన్న చందంగా మిన్నకుంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను నిర్వీర్యం చేయడంతో ప్రైవేట్ విద్యాసంసథల దోపిడీ పెరిగింది. మోడీ అనుసరిస్తున్న విధానాలనే ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాలు కూడా అనుసరిస్తున్నాయి. ఈ విషయాలపై ప్రజలు చర్చించాలి. దోపిడీ ప్రభుత్వాలను సాగనంపి తమకు మేలు చేసే ప్రభుత్వాలను ఎన్నుకుంటే తప్ప దేశం బాగుపడదు. ప్రజలకు ఊరట దక్కదు. ఇప్పటికే తీవ్రమైన ఒడుదుడుకులకు గురవుతున్న మన సామాజిక వ్యవస్థపై దీని పర్యవసానాలు మరింత ప్రమాదకరంగా ఉంటాయి.

# హైదరాబాద్‌పై బిజెపి కన్ను

**తెరపైకి వ్యూహాత్మకంగా రెండో రాజధాని అంశం**
**హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేసే కుట్రలు**
**ఇలాంటి ప్రతిపాదనకు బిఆర్ఎస్ అడ్డుపడే ఛాన్స్**

హైదరాబాద్,జూన్17: హైదరాబాద్‌ను దేశ రెండో రాజధానిగా చేయాలన్న అంశాన్ని మెల్లగా ప్రజల్లోకి తీసుకు వచ్చే ప్రయత్నాలను బీజేపీ మొదలు పెట్టింది. దీనిని మెల్లగా సెంటిమెంటుగా తీసుకుని వచ్చేందుకు ప్రయత్నిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. రెండో రాజధాని చేయాలంటే.. హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతం చేయాల్సి ఉంటుంది. హఠాత్తుగా.. మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ఈ అంశాన్ని లేవనెత్తడంతో ఈ వ్యవహారంపై బిజెపి చేస్తున్న ఆలోచనగా కనిపిస్తోంది. ఎందుకు ఇప్పుడే అంటే మరో ఐదు నెల్లలో ఎన్నికలు రాబోతున్న తరుణంలో ఎందుకు ప్రస్తావించారన్నది కూడా ఆలోచించాలి. గవర్నర్‌గా పదవీకాలం ముగిసిన తర్వాత సైలెంట్‌గా ఉన్న విద్యాసాగర్‌రావు హఠాత్తుగా తెరపైకి వచ్చారు. హైదరాబా ద్‌ను రెండో రాజధానిగా చేయాలన్న ఆలోచనను బయటపెట్టారు. బిజెపి నేతల ఆలోచన లేకుండా ఏ ప్రకటనా చేయరు. అంబేద్కర్ కూడా అదే కోరుకున్నారని చెప్పుకొచ్చారు. దీనిపై పార్టీలన్నీ ఆలోచిం చాలని పిలుపునిచ్చారు. నిజంగానే బీజేపీ.. రెండో రాజధానిగా హైదరాబాద్ ను చేస్తామంటే.. స్వాగతించేవారు ఎక్కువగా ఉంటారు. కానీ కేంద్ర పాలిత ప్రాంతంగా చేస్తామంటే మాత్రం బీఆర్ఎస్ అంగీకరించే అవకాశం ఉండదు. ఎందుకంటే తెలంగాణకు ఆదాయ వనరు.. హైదరాబాదే. కేంద్ర పాలిత ప్రాంతం అయితే ఢిల్లీలోలా పాలన అంతా కేంద్రం చేతుల్లో ఉంటుంది. అందుకే.. బీఆర్ఎస్ వ్యతిరేకించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇతర పార్టీలు కూడా.. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసి.. రెండో రాజధానిని చేస్తామంటే అంగీకరించే అవకాశం ఉండదు. కానీ కేంద్రం అనుకుంటే మాత్రం.. దేశం కోసం అన్న వాదనతో పని పూర్తి చేయడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌ను యూటి చేస్తే బిఆర్ఎస్ ఆదాయంపై దెబ్బకొట్టాలన్న దురాలోచన ఏదైనా ఉందా అన్న అనుమానాలు వస్తున్నాయి. హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగినప్పుడు సీఎం కేసీఆర్ సమక్షంలోనే అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్.. హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయడం అంబేద్కర్ స్వప్నమన్నారు. దీనిపై బీఆర్ఎస్ నేతలు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. కానీ అలాంటి ఆలోచన బీజేపీకి ఉందని తర్వాత పరిణామాలతో వెల్లడవుతూ వస్తోంది. దక్షిణాదిన రెండో రాజధాని ఉండాలన్న ప్రస్తావన చాలా రోజులుగా వస్తున్నదే. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్వాతంత్రోద్యమ కాలంలోనే ఈ మాట చెప్పారన్న ప్రచారం ఉంది. హైదరాబాద్ ను సెకెండ్ కేపిటల్ చేయాలంటూ థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్ అనే పుస్తకం 11వ అధ్యాయంలో అంబేద్కర్ రాశారు. ఈ పుస్తకం 1955లో ప్రచురిత మైనప్పుడు జనం అంబేద్కర్ వాదనతో ఏకీభవించారని.. అయినా అది కార్యరూపానికి నోచుకోలేదని చెబుతారు. తర్వాత ఆ అంశం మరుగున పడిపోయింది. ఇటీవలి కాలంలో మారిపోతున్న రాజకీయ ప్రాధాన్యలతో ఉత్తర దక్షిణ తారతమ్యాలను పోగొట్టేందుకు సెకెండ్ కేపిటల్ ఒకటి కావాలన్న అభిప్రాయం చాలా రోజులుగా ఉంది. ఢిల్లీ రాజధానిపై తరచూ చర్చలు జరుగుతూనే ఉన్నాయి. సమస్యలు లెక్కలేనన్ని ఏర్పడుతున్నాయి. బ్రిటిష్ కాలంలో రాజధానిని కోల్‌కతాకు మార్చిన 1911లో మళ్లీ ఢిల్లీకి వచ్చేసింది. అప్పటి నుంచి ప్రతీ ఏటా ఢిల్లీపై వత్తిడి పెరుగుతూనే ఉంది. అందుకే సెకెండ్ కేపిటల్ కావాలన్న డిమాండ్ పెరుగుతోంది. దక్షిణాదిన సౌతిండియాలో ఒక కేపిటల్ ఏర్పాటు చేయాలన ప్రస్తావన వచ్చినప్పుడు రెండు మూడు నగరాల పేర్లు తెరపైకి వచ్చాయి. హైదరాబాద్ తో పాటు బెంగళూరు చెన్నై మహానగరాల పేర్లు కూడా వినిపించాయి. అయితే వాతావరణ సమతౌల్యత విషయంలో అందరూ హైదరాబాద్ కే మొగ్గు కనిపించింది. ల్యాండ్ లాక్డ్ ప్రదేశమైన హైదరాబాద్ కు సెక్యూరిటీ రిస్క్ లేదు. ఏ నగరంతో పోల్చుకున్నా భద్రతలో హైదరాబాద్ కు సాటి లేదు. ప్రకాశ్ అంబేద్కర్ చెప్పినట్లుగా

ఢిల్లీ మన దేశ సరిహద్దుకు కేవలం 300 కిలోమీటర్ల దూరంలో ఉంది. పాకిస్తాన్ దండయాత్రకు చాలా దగ్గరగా ఉంటుందని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు. హస్తినాపురి నగరం రోజురోజుకు కాలుష్య కాసారంగా మారిపోతోంది. చలికాలం వచ్చిందంటే చాలు పొల్యుషన్ తో జనం రోగాల బారిన పడుతున్నారు. కాలుష్యం ప్రజలినప్పుడల్లా కేపిటల్ మార్పుపై చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చి సెకెండ్ కేపిటల్ గా ప్రకటించాలన్న ప్రతిపాదన చాలా రోజులుగా ఉన్నదే. బీజేపీ ఆ దిశగా ఆలోచిస్తే

బావుంటుందన్న చర్చ చాలా రోజులుగా జరుగుతోంది. మోదీ అమిత్ షా అనుకుంటే ఆ పని చేయగలరన్న విశ్వాసమూ అందరికీ ఉంది. అయితే హైదరాబాద్ నగరాన్ని దేశానికి రెండో రాజధాని చేసే ప్రతిపాదనేదీ కేంద్రం వద్ద లేదని మంత్రి జి.కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లో కేసీఆర్ సమక్షంలో ప్రకాష్ అంబేద్కర్ ప్రకటన చేసిన తర్వాత .. మీడియాకు చెప్పారు. కేంద్రం వద్ద లేదు కానీ.. బీజేపీ వద్ద ఉందని.. పెట్టాలనుకుంటే.. ఒక్క రోజులో పెట్టేయగలరన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

## బీఆర్ఎస్ నేతలపై కావాలనే ఐటీ దాడులు

**సోదాల్లో ఎక్కడా అక్రమాల గుర్తించేదు**
**ఐటి అధికారులకు పూర్తిగా సహకరించాం**
**భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

హైదరాబాద్,జూన్17: బీఆర్ఎస్ నేతలపై కావాలనే ఐటీ దాడులు చేస్తున్నారని ఆ పార్టీ భువనగగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సోదాలు చేపట్టిన ఐటీ అధికారులకు అన్ని రకాలుగా సహకరించామన్నారు. వాళ్ళు వచ్చిన గంటన్నరలోపే పూర్తి వివరాలు ఇచ్చినట్లు తెలిపారు. అయినా మూడురోజులు ఏదో సాధించాలని కాలయాపన చేశారని విమర్శించారు. నోటీసులు ఇచ్చి వెళ్లారని... మళ్ళీ అవసరమైతే రావాలని చెప్పారని అన్నారు. రియల్ ఎస్టేట్, డెవలపింగ్ తప్ప ఏ వ్యాపారాలు తనకు లేవన్నారు. బ్యాంక్ లాకర్లు తెరిచారన్నారు. తనపై మీడియాలో వచ్చేవి అబద్దాలని... తాను కొన్న ఆస్తులపై వివరాలు తీసుకున్నారని తెలిపారు. ఏదో ఊహించుకుని ఐటీ అధికారులు వచ్చారు... కానీ ఏమీ దొరకలేదన్నారు. ఐటీ అధికారులకు తమ సీఏ పూర్తి వివరాలు ఇచ్చారన్నారు. మంగళవారం రోజు రమ్మని నోటీసుల్లో తెలిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గత మూడు రోజులుగా నాపై కుట్ర పూరితంగానే ఐటీ జరుగుతున్నాయి. నాపై వచ్చిన ఆరోపణలు నిజం కాదు. ఐటీ సోదాలు జరిగిన మొదటి రోజే ఒక గంటన్నరలోనే పూర్తి అయ్యాయి. నాపై కక్ష్య సాధింపు చర్యలలో భాగంగా ఈ ఐటీ దాడులు. 1998 నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాను.. నాకు ఎలాంటి మైనింగ్ వ్యాపారాలు లేవు. ఐటీ అధికారులకు వారికి అనుకూలమైన సమాచారం రాకపోవడంతో నిరుత్సాహంతో వెనుతిరిగారు. విచారణలో భాగంగా ఎప్పుడు పిలిచినా వెళ్ళడానికి సిద్ధం. నాకోసం మూడు రోజులుగా ఉన్న కార్యకర్తలకు, నాయకులకు అందరికి ధన్యవాదాలు అని పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. కాగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. గత మూడు రోజులుగా ఎమ్మెల్యే ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డికి సంబంధించిన కంపెనీలు వాటికి సంబంధించిన ఆడిటర్లు వారి ఆర్థిక లావాదేవీలపై ఐటీ దృష్టి పెట్టింది. సోదాల్లో కీలక మైనా సమాచారాన్ని అధికారులు సేకరించారు. ఎమ్మెల్యేకు కంపెనీలు, వ్యాపార వ్యవహా రాలు, వారు చెల్లిస్తోన్న పన్నులుకు మధ్య భారీ వ్యత్యాసాన్ని ఐటీ అధికారులు గుర్తించినట్టు సమాచారం. పైళ్ల శేఖర్ భార్య వనితా రెడ్డికి చెందిన తీర్థా గ్రూప్ సంస్థ, వైష్ణవి వ్యాపార సంస్థలకు సంబంధించిన లావాదేవీలను కూడా ఐటీ శాఖ పరిశీలించినట్లు తెలుస్తోంది. తీర్థా గ్రూప్‌కు డైరెక్టర్‌గా ఉన్న వనితా రెడ్డి బంధువుల ఇళ్లలో కూడా సోదాలు జరిపి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలకు సంబంధించి హైదరాబాద్, బెంగళూరులో సాగించిన వెంచర్లు, విల్లాల అమ్మకాల్లో నగదు లావాదేవీలను గుర్తించినట్టు సమాచారం. ఇద్దరు ఎమ్మెల్యేలు వారి కుటుబ సభ్యుల పేర్లతో ఉన్న బ్యాంకు లాకర్లను ఐటీ అధికారులు గుర్తించారు. కీలక డాక్యుమెంట్లు, విలువైన ఆభరణాలను ఐటీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

## నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టిస్తున్న బిజెపి

**సిసిఐ పునరుద్దరణపై కేంద్రాన్ని నిలదీయండి**
**ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం కాదు..ఆదుకోండి**
**ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కమిషన్ ఛైర్మన్ వేణుగోపాలాచారి**

నిర్మల్,జూన్17: నిరుద్యోగ యువతను బిజెపి నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్రమాజీ మంత్రి, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి ఆగ్రహం వ్యక్తంచేశారు. సీసీఐ పునరుద్ధరణ కోసం నోరుమెదపని వారికి రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బీజేపీ పాలనలో దేశంలో నిరుద్యోగం ఎంత పెరిగిందో.. ఉద్యోగాలు లేక యువత ఎంత బాధ పడుతున్నారో తెలుసుకోవాలని అన్నారు. ఆదిలాబాద్‌లోని సీసీఐని వెంటనే తెరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీసీఐ విషయంలో ప్రభుత్వం అన్ని విధాలా సహకరించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. బీజేపీ నేతలకు దమ్ముంటే సీసీఐ తెరిపించాలన్నారు. కేంద్రం ఇప్పటికే అనేక సంస్థలను ప్రైవేట్‌కు అమ్మేసిందని, దీంతో వేల మంది రోడ్డున పడ్డారని చెప్పారు. ఇప్పుడు ఎల్ఐసీ సహా అనేక కంపెనీల వాటాలను అమ్మకానికి పెట్టిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎయిర్ ఇండియాను టాటాలకు అప్పగించారని, ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేస్తున్నదని వెల్లడించారు. విచ్చలవిడిగా ప్రభుత్వరంగ సంస్థలు అమ్మడం వల్ల దాదాపు రెండున్నర లక్షల మంది ఉద్యోగాలను కోల్పోయారు. ఆ కుటుంబాలకు బీజేపీ నేతలు సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. సీసీఐ పునరుద్ధరిస్తే రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని రాయితీలు కల్పిస్తామని ఇప్పటికే మంత్రి కెటిఆర్ ప్రకటించారని అన్నారు. కేంద్రానికి చేతకాకపోతే రాష్ట్రానికి అప్పగించాలని తెలిపారు. సీసీఐ కోసం చేస్తున్న ఆందోళనకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీ సర్కారుపై ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత నియామకాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని చెప్పారు. బీజేపీ నాయకులకు తెలంగాణలో ఉద్యోగ అవకాశాలు.. నోటిఫికేషన్ల గురించి మాట్లాడే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగం శాతం 7.91 శాతం ఉండగా, తెలంగాణలో 2.2 శాతం మాత్రమే ఉందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) వెల్లడించింది. నిరుద్యోగ రేటు తక్కువగా ఉన్న 5 రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో నిలిచిందన్నారు. కేంద్రం లెక్కల్లో 15,62,962 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఆర్మీలో 2 లక్షలు, రైల్వేల్లో మూడు లక్షలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 41,177 పోస్టులను భర్తీ చేయాల్సి ఉందన్నారు.

## ఇక కరెంట్ కు స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు

చెన్నై, జూన్ 17, (న్యూస్ పల్స్)దేశంలోని పలు రాష్ట్రాల ప్రభుత్వాలు స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నాయి. ఈక్రమంలోనే వినియోగదారులు విద్యుత్ వాడకం, తమ ఖాతాలో ఉన్న బ్యాలెన్స్ ను రోజువారీగా మొబైల్ ఫోన్లలో చెక్ చేసుకునే వీలును కల్పించేందుకు కేంద్ర విద్యుత్ శాఖ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన విద్యుత్తు వినియోగదారుల హక్కులను సవరిస్తూ.. గురువారం కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం డిస్కంలు అన్ని రకాల స్మార్ట్ మీటర్లను ప్రతిరోజూ కనీసం ఒక్కసారైనా రిమోట్ విధానంలో పరిశీలించాలి. స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్ వినియోగదారులకు వారి విద్యుతు వాడకానికి సంబంధించిన సమాచారాన్ని వెబ్ సైట్ లేదా మొబైల్ యాప్ లేదా ఎస్ఎంఎస్ ల ద్వారా అందుబాటులో ఉంచాలి. ఎప్పటికప్పుడు వారు తాము వాడిన యూనిట్లు, దానికి అయిన ఖర్చు, మిగిలిన నగదు నిల్వను తనిఖీ చేసుకోవడానికి వీలు కల్పించాలని విద్యుత్తు శాఖ పేర్కొంది. స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేసిన తర్వాత విద్యుత్తు వాడకం గరిష్ట స్థాయిలో రికార్డు అయితే దాన్ని అంతకుముందు కాలానికి వర్తింపజేసి జరిమానా విధించకూడదు. స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేసేటప్పుడు ఇచ్చిన పరిమితికి మించి గరిష్ఠ స్థాయిలో ఒక నెలలో విద్యుత్తు వాడకం నమోదు అయితే ఆ బిల్లింగ్ కాలం వరకు బిల్లును వాస్తవంగా నమోదైన గరిష్ఠ డిమాండ్ ఆధారంగా లెక్కించాలి. ఆ లెక్కింపులో వచ్చిన మార్పును వినియోగదారుడికి ఎస్ఎంఎస్ లేదా మొబైల్ యాప్ ద్వారా తెలిసేలా చేయాలి. వినియోగదారులకు మీటర్ కేటాయించే సమయంలో దాని సామర్థ్యాన్ని నిర్ధారిస్తారు. ఒక ఆర్థిక సంవత్సరంలో విద్యుత్తు వినియోగం.. దానికి మించి నమోదు అయితే అందులోని కనిష్ఠ రికార్డు మొత్తాన్ని పరిగణలోకి తీసుకొని మీటర్ లోడ్ ను సవరించాలి. తదుపరి ఆర్థిక సంవత్సరం నుంచి ఆ ప్రకారం బిల్లింగ్ సైకిల్ అమలు చేయాలి. విద్యుత్ వినియోగాన్ని సమతౌల్యం చేయడానికి వాడుక సమయాన్ని పీక్ అవర్స్, టైమ్ ఆఫ్ డే గా విభజిస్తారు. టైమ్ ఆఫ్ డేలో వినియోగం తక్కువ ఉంటుంది కాబట్టి ఆ సమయంలో వాడే విద్యుత్తుకు తక్కువ రుసుం వసూలు చేయాలని కేంద్రం పేర్కొంది. ఎలాంటి వినియోగదారులకు ఎప్పటి నుంచి ఈ నిబంధనను వర్తింపజే యాలో ఇందులో పూర్తిగా వివరించింది. పది కిలో వాట్లకు మించి డిమాండ్ ఉన్న వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు 2024 ఏప్రిల్ ఒకటవ తేదీ లోపు టైమ్ ఆఫ్ డే టారిఫ్ అమలు చేయాలని స్పష్టం చేసింది. వ్యవసాయ దారులు మినహా ఇతర వినియోగదారుల అందరికీ ఈ నిబంధనను 2025 ఏప్రిల్ 1వ తేదీలోపు వర్తింపజేయాలని పేర్కొంది. స్మార్ట్ మీటర్ వినియోగదారులకు అయితే ఈ టారిఫ్ ను మీటర్ ఏర్పాటు చేసిన తక్షణం అమలు చేయాలి. టైమ్ ఆఫ్ డేగా ప్రకటించిన సమయంలో వాణిజ్య వినియోగదారులు వాడే విద్యుత్తుకు వసూలు చేసే ఛార్జీలు సాధారణ రుసుంలో 20 శాతం మించి తగ్గకూడదని వెల్లడించింది. సాధారణ వినియోగదారుల నుంచి వసూలు చేసే ఛార్జీ 10 శాతానికి మంచి తగ్గకూడదని వివరించింది.

## 1000 తగ్గి... 400 పెరిగిన బంగారం

ముంబై, జూన్ 17, బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పడుతున్నాయని సంతోషించేలోపే మళ్లీ పెరుగుతున్నాయి. ఈ నెల 10వ తేదీ నుంచి వరుసగా 5 రోజులుగా బంగారం ధర తగ్గుముఖం పట్టింది. ఏకంగా రూ. వెయ్యి వరకు తగ్గింది. అయితే శనివారం మళ్లీ ఒక్కసారిగా బంగారం ధరలో పెరుగుదల కనిపించింది. ఒకే రోజులో తులంపై ఏకంగా రూ. 400 పెరిగింది. దీంతో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 55,100గా ఉండగా, 24 క్యారెట్స్ బంగారం ధర రూ. 54,700 వద్ద కొనసాగుతోంది. ఇక ఈ రోజు దేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో బంగారం ధరలో పెరుగుదల కనిపించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బంగారం ధరలు భారీగా పెరిగాయి. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయంటే.. తెలంగాణ రాజధానిలో శనివారం బంగారం ధర రూ. 400 పెరిగింది. దీంతో ఇక్కడ 22 క్యారెట్ల పసిడి ధర రూ. 55,100గా ఉండగా, 24 క్యారెట్స్ ధర రూ. 60,110వద్ద కొనసాగుతోంది. నిజామాబాద్‌లో 22 క్యారెట్స్ గోల్డ్ ధర రూ. 55,100కాగా, 24 క్యారెట్ల ధర రూ. 60,110గా ఉంది. ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ. 55,100గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ. 60,110గా ఉంది. ఇక సాగర నగరం విశాఖపట్నంలో 22 క్యారెట్స్ ధర రూ. 55,100కాగా, 24 క్యారెట్ల ధర రూ. 60,110 వద్ద కొనసాగుతోంది. ఆధ్యాత్మికత నగరం తిరుపతిలో 22 క్యారెట్ల ధర రూ. 55,100కాగా, 24 క్యారెట్స్ ధర రూ. 60,110గా ఉంది.దేశంలోని పలు ప్రధాన నగరాల విషయానికొస్తే.. ఢిల్లీలో 24 క్యారెట్స్ గోల్డ్ ధర రూ. 60,460గా ఉంది.కిలో వెండి ధర రూ. 73,100, చెన్నైలో రూ. 78,500, బెంగళూరులో 73,000 వద్ద కొనసాగుతోంది. ఇక తెలంగాణ రాజధానిలో కిలో వెండి ధర రూ. 78,500కాగా, విజయవాడ, విశాఖపట్నంలో రూ. 78,500వద్ద కొనసాగుతోంది.

## పంట కాలువలోకి దూసుకు పోయిన పల్లె వెలుగు

విజయవాడ పెదపారుపూడి మండలం లో తృటిలో పెను ప్రమాదం తప్పింది. విజయవాడ నుండి గుడివాడ వస్తున్న పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు వానపాముల వద్ద అదుపుతప్పడంతో పక్కనే ఉన్న పంట బోధిలోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సులో ఉన్న 68 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ముందు వెళ్తున్న ఆటో సడన్ బ్రేక్ వేయడంతో, దానిని తప్పించే క్రమంలో రోడ్డుపై ఉన్న గుంతల కారణంగా బస్సు అదుపుతప్పి బోదేలోకి వెళ్లిందని బస్సు డ్రైవర్ తెలియజేశాడు. గుడివాడ కంకిపాడు రహదారిపై తరచూ ప్రమాదాల కారణంగా అనేక మంది అమాయకులు చనిపోతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పెదపారుపూడి మండలం లో తృటిలో పెను ప్రమాదం తప్పింది. విజయవాడ నుండి గుడివాడ వస్తున్న పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు వానపాముల వద్ద అదుపుతప్పడంతో పక్కనే ఉన్న పంట బోధిలోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సులో ఉన్న 68 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ముందు వెళ్తున్న ఆటో సడన్ బ్రేక్ వేయడంతో, దానిని తప్పించే క్రమంలో రోడ్డుపై ఉన్న గుంతల కారణంగా బస్సు అదుపుతప్పి బోదేలోకి వెళ్లిందని బస్సు డ్రైవర్ తెలియజేశాడు. గుడివాడ కంకిపాడు రహదారిపై తరచూ ప్రమాదాల కారణంగా అనేక మంది అమాయకులు చనిపోతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

## బైకు, లారీ ఢీ?దంపతులు మృతి

అనంతపురం అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం పెన్నఅహోబిలం వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను లారీ ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనలో బైకుపై వెళుతున్న అనంతపురానికి చెందిన నాగరాజు (30), శ్వేత (25) దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు పిల్లలు హేమంత్ (4), భానుశ్రీ (6) లకు గాయాలయ్యాయి.

## మడికి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**నలుగురు ఘటనా స్థలంలోనే మృతి**

**ఆరుగురికి తీవ్ర గాయాలు**

కోనసీమ అంబేద్కర్ కొనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని మడికి 216(ఏ)జాతీయ రహదారిపై ఈరోజు తెల్లవారుజామున సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఆరుగురికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించినట్లు రావులపాలెం సర్కిల్ సిఐ రజని కుమార్ తెలియజేశారు. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం ముందుర్తి గ్రామానికి చెందిన 9 మంది వ్యక్తులు ఏపీ 35 డబ్ల్యు 2306 నెంబర్ గల టాటా ఏసీ పై మందపల్లి దైవ దర్శనానికి వెళుతుండగా, విశాఖపట్నం ఎయిర్పోర్ట్ వద్ద నుండి పాలకొల్లు వెళ్తున్న ఏపీ 39 సి 2266 నెంబర్ గల ఫోర్డు టిటానియం కారుతో అతి వేగంగా వచ్చి టాటా ఏసీ వాహనాన్ని బలంగా ఢీకొనడంతో టాటా ఏసీ ఆవాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులు, కార్ లో ఉన్న డ్రైవర్ తో సహా నలుగురు వ్యక్తులు అక్కడికి అక్కడే మృతి చెందారు.

# అపచారం వల్లే అగ్ని ప్రమాదాలా...

తిరుపతి, జూన్ 17, తిరుపతి నగరంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కోట్ల రూపాయల్లో ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఉదయం గోవిందరాజస్వామి ఆలయం సమీపంలోని లావణ్య ఫొటో ఫ్రేమ్ వర్క్స్ షాపులో మంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు ఉవ్వెత్తున వ్యాపించి.. ఇళ్ల దిశగా వచ్చాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దూరంగా పరుగెత్తారు. గోవిందరాజస్వామి ఆలయ రథానికి సమీపం వరకూ మంటలు వ్యాపించాయి. స్థానికులు కొంత మంది కలిసి రథాన్ని దూరంగా లాగడంతో ప్రమాదం తప్పింది. ఈలోగా అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పి వేశారు. 2 గంటలకు పైగా శ్రమించి మొత్తం 10 ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. గోవిందరాజస్వామి ఆలయం పక్కన ఉన్న నాలుగు అంతస్తుల భవనంలో ఫోటో ఫ్రేమ్ వర్క్స్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంలో భవనం ముందు ఉన్న 5 బైక్‌లు దగ్ధమయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ప్రమాదం జరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. తిరుపతిలో అపచారం జరగడం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక టీడీపీ నేతలు ఆరోపించారు. ఘాట్ రోడ్డులో ఇటీవల చోటు చేసుకున్న ప్రమాదాల గురించి పరోక్షంగా ప్రస్తావించారు. తిరుమలలో జరుగుతున్న అపచారాలు, అన్యమత ప్రచారం లాంటి అపశ్రుతుల వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని టీడీపీ నాయకురాలు సుగుణమ్మ ఆరోపించారు. గోవిందరాజస్వామి ఆలయ ప్రాంగణంలో రావిచెట్టు పడిపోతే.. ఆలయాన్ని సంప్రోక్షణ చేశారా అని ఆమె ప్రశ్నించారు. తిరుమల కొండపైకి అన్యమత ప్రచారానికి సంబంధించిన స్టిక్కర్ ఉన్న వాహనం ఎలా వెళ్లిందని ఆమె ప్రశ్నించారు. గంగమ్మ జాతరలోనూ అపచారం జరిగిందని,

తిరుపతిలో అపచారాల వల్లే తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని సుగుణమ్మ అన్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం బ్రాహ్మణులతో అన్నీ చెప్పించుకొని, తిరుపతి నగరం మొత్తం శాంతి ప్రవచనాలు పలికించాలని ఆమె కోరారు. ఈ అగ్నిప్రమాదాన్ని టీడీపీ నేతలు రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ప్రమాదం ఎలా జరిగిందనే అంశంపై సమగ్ర విచారణ చేయిస్తున్నామని ఆయన తెలిపారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి, అధికారులతో కలిసి ఆయన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంలో గోవిందరాజస్వామి వారి రథానికి మంటలు? అంటుకున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. కొంత మంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని ఆయన హితవు పలికారు.

# సేవా కార్యక్రమాలపై షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్

గుంటూరు, జూన్ 17, టీడీపీ నేత నారా లోకేష్ ప్రస్తుతం రాజకీయాల్లో యాక్టీవ్ గా ఉంటున్నారు. ఓ వైపు పాదయాత్రలో పాల్గొంటూనే మరోవైపు మంగళగిరి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు కూడా విస్తృతంగా చేస్తున్నారు. ఆయన పాదయాత్రలో ఉన్నా కూడా తెలుగుదేశం సైనికులు, తెలుగు యువత ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది మంగళగిరి తెలుగుదేశం పార్టీ. ఇటీవలే ఆయన పాదయాత్రను పూర్తి చేసుకున్నారు. అయితే మంగళగిరిలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను ప్రపంచానికి పరిచయం చేసే విధంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ ఓ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. మంగళగిరిలో జరుగుతోన్న సేవా కార్యక్రమాలపై షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ ను నిర్వహించనుంది. ఆ కాంటెస్ట్ కు సంబంధిచిన వివరాలను ఓ ప్రకటనలో తెలిపింది పార్టీ. టీడీపీ నేత నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో విస్తృతంగా జరుగుతున్న సేవా కార్యక్రమాలపై ఓ షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ ను నిర్వహించనుంది పార్టీ. ఈ షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ కు సంబంధించిన వివరాలను ఇటీవలే ప్రకటించింది పార్టీ. ఈ షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ లో పాల్గొనాలనుకునే వారు వారి ఎంట్రీలను జూన్ 13 నుంచి 30 వ తేదీలోపు మంగళగిరిలో ఉన్న టీడీపీ కార్యాలయంలో ఉచితంగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తీయబోయే షార్ట్ ఫిల్మ్ ను కంప్లీట్ చేసుకొని ఆ లింక్ లను ఆగష్టు 13 వ తేదీలోపు టీడీపీ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. ఈ షార్ట్ ఫిల్మ్ నిడివి 5 నిమిషాల కన్నా ఎక్కువ ఉండకూడదని తెలిపారు. షార్ట్ ఫిల్మ్ థీమ్ కి కావాల్సిన అన్ని వివరాలు రిజిస్ట్రేషన్ సమయంలో టీడీపీ కార్యాలయంలో అందిస్తారని వెల్లడించారు. ఈ షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ లో గెలిచిన వారికి మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండో బహుమతిగా రూ.50 వేలు, మూడో బహుమతిగా రూ.30 వేలు ఇవ్వనున్నారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి తగిన అవకాశాలు కల్పిస్తారని చెప్పారు. అంతే కాకుండా సోషల్ మీడియా వేదికలపై ఎక్కువ వ్యూస్ వచ్చిన మొదటి మూడు షార్ట్ ఫిల్మ్ లకు రూ.50, రూ.30 వేలు, రూ.20 వేలు అందజేస్తామని పేర్కొన్నారు. ఇవి కాకుండా ఓ మూడు షార్ట్ ఫిల్మ్ లను ఎంపిక చేసి కన్సోలేషన్ బహుమతి కింద రూ.10 వేలు అందజేస్తామని తెలిపారు.

గత ఎన్నికలతో పోలిస్తే నారా లోకేష్ రాయకీయంగా చాలా యాక్టీవ్ అయినట్టే కనిపిస్తున్నారు. 2014 ఎన్నికల తర్వాత ఆయన మంత్రిగా పని చేసిన అనుభవం ఉన్నా నేరుగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి రాలేదు. 2019లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళగిరిలో పోటీ చేసిన ఆయన ఓటమిపాలయ్యారు. ఎన్నికల్లో ఓడిపోయినా మంగళగిరిను మాత్రం వదల్లేదు. ఓ వైపు రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేస్తూనే మరోవైపు మంగళగిరిలో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే నియోజకవర్గంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు, రోడ్ల మరమ్మతులు, తాగునీటి సమస్యలు, అన్నా క్యాంటీన్లు, ఆరోగ్య సంజీవని రథాలు, స్త్రీ శక్తి కార్యక్రమం, చేనేతలకు సాయం, తోపుడు బండ్లు, ట్రై సైకిల్స్ ఇలా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్నారు. ఏదేమైనా ఈసారి మంగళగిరిలో గెలుపే లక్ష్యంగా నారా లోకేష్ ముందుకు దూసుకెళ్తున్నారు.

# ఆచితూచి అడుగులు...



విజయవాడ, జూన్ 17,2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత చంద్రబాబు బీజేపీ విషయంలో సైలెంట్ అయ్యారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తాను బీజేపీపై తీవ్రంగా పోరాడినా ప్రజల మద్దతు లభించలేదు. ఇక అప్పటి నుంచి బీజేపీతో పొత్తు కోసం చంద్రబాబు నాయుడు ఎడతెగని ప్రయత్నాలు చేస్తున్న సంగతి మనందరికీ తెలిసిందే. బీజేపీ నాయకులు టీడీపీని దూరంగా ఉంచినప్పటికీ, చంద్రబాబు పట్టుదలతో వారిని వెంబడించారు. చివరగా వచ్చే ఏపీ ఎన్నికల్లో టీడీపీతో బీజేపీ చేతులు కలిపే సూచనలు కనిపిస్తున్నాయి. పొత్తులో భాగంగా బీజేపీ కనీసం 13 ఎంపీ సీట్లను అభ్యర్థిస్తోందని, 10 సీట్లు కైవసం చేసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. ఒక వేళ చంద్రబాబు ఈ ఒప్పందానికి అంగీకరిస్తే, ప్రస్తుతం టీడీపీకి మద్దతు ఇస్తున్న మైనారిటీ మరియు ఎస్సీ–ఎస్టీ వర్గాల ఓటర్ల నుండి మద్దతు కోల్పోయే అవకాశం ఉంది. ఒక సర్వే ప్రకారం.. ఈ మైనారిటీ, ఎస్సీ–ఎస్టీ ఓటర్లలో సుమారు 30% మంది టీడీపీకి మద్దతు ఇస్తున్నారు. వారు వైసీపీకి విధేయత చూపడం చాలా పెద్ద దెబ్బ అనే చెప్పాలి. జనసేనతో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేస్తే వైసీపీకి సవాల్‌గా మారుతుందని టీడీపీ సొంత సర్వేలు చెబుతున్నాయి. అయితే, బీజేపీ కూటమిలో చేరితే టీడీపీ కనీసం 3–4% ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ క్లిష్ట సమయంలో చంద్రబాబు నాయుడు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం వల్ల కలిగే నష్టాలు, వాటిని తిరస్కరించడం వల్ల కలిగే ప్రమాదాల మధ్య నలిగిపోతున్నారు కొత్త మాట చంద్రబాబు ప్రస్తుతం అనిశ్చిత స్థితిలో ఉన్నారు. తన రాజకీయ భవిష్యత్తుపై గణనీయమైన ప్రభావాలను కలిగించే కఠినమైన నిర్ణయాన్ని ఎదుర్కొంటున్నారు. మరోవైపు టీడీపీ పరిస్థితి కూడా చాలా దయనీయంగా ఉంది. ప్రజల్లో ఆదరణ తగ్గిపోయింది. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తికి తన సొంత నియోజకవర్గం కుప్పంలో ఎక్కడ ఓడిపోతానేమోన్న భయం పట్టుకుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అందుకే చంద్రబాబు.. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం పక్కా స్కెచ్‌లు గీస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. అధికారంతో పాటు తన పార్టీకి పూర్వ వైభవం తెప్పించుకునేందుకు చంద్రబాబు చాలా కష్టపడుతున్నారు. మరో వైపు తూర్పు గోదావరి జిల్లాలో కొనసాగుతున్న వారాహి విజయ యాత్ర సంచలనాలకు కేంద్రంగా మారుతోంది. గతంలో పవన్ బహిరంగ సమావేశాల్లో, ర్యాలీల్లో పాల్గొన్నప్పుడు అధికారం వైకాపాను విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకునేవారు. ముఖ్యంగా జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించేవారు. పొత్తులతోనే తాను ముందుకు వెళ్తానని అనేవారు. కానీ మొన్నటి నుంచి ప్రారంభమైన వారాహి యాత్రలో తన మ్యానిఫెస్టోను కూడా ప్రకటించారు. కత్తిపూడిలో జరిగిన వారాహి యాత్ర అనంతరం పవన్ కాకినాడ దగ్గర ఉన్న చేబ్రోలులో రైతులు, చేనేత కళాకారులు, పట్టు రైతులతో ఆయన మాట్లాడారు. జనసేనకు ఒక్కఛాన్స్ ఇవ్వాలని, రాష్ట్రాన్ని బంగారు ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తానని చెప్పారు. దానికి కొనసాగింపుగా 2024, 2029 లో తనను ముఖ్యమంత్రిని చేయాలని రాష్ట్ర భవిష్యత్తును మార్చేస్తానని చెబుతున్నారు. ఒకవేళ తన పాలన నచ్చుకుంటే రెండేళ్లలో తానే స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకుంటానని చెబుతున్నారు. పదేళ్లు పరిపాలించడానికి ఛాన్స్ అడిగి రెండేళ్లలో తప్పుకుంటానని పవన్ చెప్పడంపై రాజకీయ పరిశీలకులు విభిన్నంగా స్పందిస్తున్నారు. పేరుకు జగన్‌లా ఒక్క ఛాన్స్ అని అంటున్నా, తనకు రెండు ఛాన్సులు కావాలని పరోక్షంగా పవన్ అడుగుతుండటం విశేషం

# టీటీడీ ఘాట్ రోడ్డులో మహాశాంతి హోమం

తిరుమల, జూన్ 17, తిరుమల ఘాట్ రోడ్డులో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో టీటీడీ ఘాట్ రోడ్డులో మహాశాంతి హోమం నిర్వహించింది. వెంకటేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి అనుగ్రహం కోరుతూ ఏడో మైలు దగ్గర హోమం చేశారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సుల వల్లే రోడ్డు ప్రమాదాల్లో భక్తులకు పెద్ద గాయాలు కాలేదన్నారు టీటీడీ ఈవో ధర్మారెడ్డి. ఈ హోమం ద్వారా ఎలాంటి ఆపదలు కలుగకుండా నివారణ చేయొచ్చు అన్నారుతిరుమల ఘాట్ రోడ్డులో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు టీటీడీ మహాశాంతి హోమం జరిపించింది. అయితే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఎవరూ చనిపోలేదు కానీ.. వాహనాలు పాడైపోయాయి. అంతేకాకుండా భక్తులు గాయాలపాలయ్యారు. అయితే ఆ వెంకటేశ్వరస్వామి చల్లని చూపు వల్లనే భక్తులకు ఎలాంటి ఆపద జరగడం లేదని తెలిపారు టీటీడీ ఈవో ధర్మారెడ్డి. అయితే ఈ హోమం ద్వారా ఎలాంటి ప్రమాదాలు, ఆపదలు కలుగుకుండా నివారణ చేయొచ్చని.. అందుకే మహాశాంతి హోమం జరిపించినట్లు ఈవో తెలిపారు. డౌన్ ఘాట్ రోడ్డులోని ఏడో మైలు శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర మహా శాంతి హోమం జరిపారు. ఈ కార్యక్రమంలో ఈవో పాల్గొన్నారు. ఘాట్ రోడ్లలో వరుస ప్రమాదాల్లో ఏపీఎస్ఆర్టీసీ బస్సు బోల్తా పడటంతో పాటుగా.. మరికొన్ని ప్రమాదాలు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఘటనల అనంతరం ఘాట్ రోడ్డు ప్రమాదాలను ఎలా అధిగమించాలనే అంశంపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్టీసీ ఆర్ఎంలతో సమావేశం నిర్వహించినట్లు ఈవో చెప్పారు. అదే సమయంలో, భక్తుల భద్రత కోసం శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామివారి అనుగ్రహం కోరుతూ హోమం నిర్వహించాలని టీటీడీ ఆగమ సలహాదారులు సూచించారన్నారు. అందుకోసమని ఘాట్ రోడ్లలో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా ఉండేందుకు.. మహా శాంతి హోమం నిర్వహించిన్నట్లు ఈవో తెలిపారు. ఆపదలు, భయాందోళనలు, అంటువ్యాధులు మొదలైన అశుభాలు కలిగినప్పుడు మహాశాంతి హోమం నిర్వహించాలని ఆగమ సలహాదారు శ్రీ మోహన రంగాచార్యులు, తిరుమల ఆలయ ప్రధాన అర్చకులలో ఒకరైన శ్రీ వేణుగోపాల దీక్షితులు తెలిపారు. ఈ హోమం నిర్వహించడం ద్వారా ఎటువంటి ఆపదలు కలుగకుండా నివారణ చేయవచ్చని వారు వివరించారు.

# చికెన్ ఆల్ టైమ్ రికార్డ్



విజయవాడ, జూన్ 17, తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధర ఆకాశాన్ని తాకాయి. ఏపీలో భగ్గుమంటున్న ఎండలకు తోడు.. పెరుగుతున్న చికెన్ ధరలతో జనాలకు చెమటలు పడుతున్నాయి. చికెన్ ధర నెల వ్యవధిలోనే రూ.80 నుంచి రూ.100 వరకు పెరిగింది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో చికెన్ ధర రూ. 320 నుంచి రూ.330 వరకు ఉంది. ఎండల ప్రభావంతో పాటూ రవాణా ఛార్జీలు, కోళ్ల దాణా ఖర్చులు పెరగడంతో ధరలు పెరగడంతో చికెన్ రేట్లు పెంచాల్సి వచ్చిందని వ్యాపారులు చెబుతున్నారు. వీకెండ్, అందులో ఆదివారం రోజున చికెన్ తిందామని మార్కెట్‌కు వెళ్లిన జనాలు ధరలు చూసి అవాక్కయ్యారు. కేజీ చికెన్ ధరకు కొంత కలిపితే అరకిలో మటన్ వస్తుందని మటన్ షాపులకు వెళ్లారు.. మరికొందరు చేపలవైపు మొగ్గు చూపారు. వీకెండ్‌లో భారీగా ఉండే చికెన్ అమ్మకాలు చాలా వరకు పడిపోయాయి. దీంతో చికెన్ వ్యాపారులు ఉసూరుమన్నారు. చికెన్ ధరలు భారీగా పెరగడానికి కారణాలు లేకపోలేదు. అసలే వేసవికాలం.. ఎండకు తోడు వేడిగాలులు వీస్తున్నాయి. దీంతో వేలాదిగా కోళ్లు చనిపోతున్నాయని చెబుతున్నారు రైతులు. అలాగే ఈ వాతావరణం దెబ్బకు కోళ్లు ఆహారం సరిగా తీసుకోకపోవడంతో ఎదుగుదల కూడా లేదంటున్నారు. ఈ ప్రభావంతో మాంసం ఉత్పత్తి తగ్గిపోయిందని చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు కూడా 45 డిగ్రీల వరకు చేరాయి.. మనుషులే ఈ ఎండకు అల్లాడిపోతున్నారు. కోళ్లు కూడా ఎండలకు అల్లాడిపోతున్నాయి. కోళ్లను కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.. కానీ ఫలితం లేదంటున్నారు వ్యాపారులు. వేసవికాలంలో కోళ్ల మరణాలు సాధారణమే.. కానీ ఈసారి మాత్రం ఎక్కువ సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయని పౌల్ట్రీ రైతులు చెబుతున్నారు. కోళ్లను ఎండ వేడిమి నుంచి కాపాడేందుకు నీళ్లు చల్లుతూ.. ఆ చుట్టుపక్కల వాతావరణం చల్లబరిచే ప్రయత్నం చేస్తున్నా పెద్దగా ఫలితం లేదంటున్నారు. అలాగే ఈ ఎండల దెబ్బకు కోళ్లు సరిగా ఆహారం తీసుకోవడం లేదు.. దీంతో కోడి బరువు కూడా తగ్గుతోందంటున్నారు. దీంతో మాంసం ఉత్పత్తిపై ప్రభావం పడుతోంది అంటున్నారు. చికెన్ మాత్రమే కాదు గుడ్లపై కూడా ప్రభావం కనిపిస్తోంది. ఈ ఏడాది ఎండల కారణంగా గుడ్ల ఉత్పత్తి తగ్గింది. ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్డు ధర రూ. 4.40 నుంచి చిల్లర ధర రూ. 4.85 పలుకుతోంది. అయితే గిట్టుబాటు ధర గుడ్డు ధర రూ. 5.25 ఉండాలంటున్నారు రైతులు. ఎండలతో పాటూ దాణా ధరల పెరిగాయని.. తగ్గిన ఎగుమతులతో నష్టాల్లో ఉన్నామంటున్నారు. మరో నాలుగైదు రోజులు ఎండలు కొనసాగుతాయన్న వాతావరణశాఖ హెచ్చరికలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఫస్ట్ డే... ఫస్ట్ షో...

**వినూత్న ప్రయత్నంలో ఏపీ ఫైబర్**

విజయవాడ, జూన్ 17, ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ ప్రజలకు మరో వెసులుబాటు కల్పిస్తోంది. పాత కొత్త సినిమాలు చూసేందుకు ఓ యాప్‌ను తీసుకొస్తోంది. ఇప్పటికే లేటెస్ట్ సినిమాలు రిలీజ్ రోజునే ఇంట్లో కూర్చొని చూసుకునేలా చేశారు. ఇప్పుడు దానికి మరింత అడ్వాన్స్‌డ్‌గా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పుడున్న ఓటీటీ ప్లాట్‌ఫామ్ మాదిరిగానే కొత్త యాప్‌కు శ్రీకారం చుట్టబోతున్నట్టు ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఏపీఎస్ఎఫ్ఎల్) ఛైర్మన్ గౌతం రెడ్డి చెప్పారు. ఈ యాప్ ద్వారా పాత, కొత్త సినిమాలు చూడవచ్చని పేర్కొన్నారు. ఈ మధ్య విశాఖలో నిరీక్షణ అనే సినిమా థియేటర్‌లో రిలీజ్ అయిన రోజే ఇంట్లో కూర్చొని చూసే అవకాశం కల్పించారు. కొత్త సినిమాను ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేయొచ్చు. దీనికి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఫస్ట్‌డే ఫస్ట్ షోకు మంచి స్పందన వస్తున్నందున ఇప్పుడు రెండో సినిమా కూడా ఇలా విడుదల రోజే ఫైబర్‌నెట్‌లో వేయబోతున్నారు. ఇవాళ లవ్ యూ టూ అనే సినిమాను అందిస్తున్నారు. కేవలం 39 రూపాయలకే కొత్త సినిమాను ఇంటిల్లపాది చూడవచ్చు. ఒకసారి బుక్ చేసుకుంటే 24 గంటల్లో ఎప్పుడైనా ఆ సినిమాను చూడవచ్చు. చిన్ని చిత్రాలను ప్రోత్సహించేందుకే ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని గౌతంరెడ్డి అన్నారు. అదే టైంలో థియేటర్‌కు వెళ్లి సినిమాలు చూడలేని ప్రేక్షకులకు తక్కువ ధరకే కొత్త సినిమాలు చూశామన్న ఆనందాన్నికూడా అందిస్తున్నామన్నారు. ఇప్పుడు తాము తీసుకున్న నిర్ణయం థియేటర్లకు, ఓటీటీ వాళ్లకు అసలు పోటీయే కాదన్నారు. ఇది కేవలం సర్వీస్ మాత్రమేనని అన్నారు. భవిష్యత్‌లో థియేటర్‌లో వేసే ప్రతి సినిమా కూడా ఫైబర్ నెట్ వినియోగదారులు వీక్షించేలా ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు.

# దాహం తీర్చండి మహాప్రభో..

కర్నూలు, జూన్ 16, నల్లమల అటవీ ప్రాంతంలో జీవనం సాగించే చెంచులకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. పలు చోట్ల తాగు నీటి వనరులున్నా వాటిని చెంచుల దరికి చేర్చేందుకు అధికారులు శ్రద్ధ చూపడం లేదు. వీరి సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) మొద్దు నిద్ర వీడడం లేదు. దీంతో తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక చెంచులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కాదు. అధికారులు స్పందించి చెంచులు ఎదుర్కొంటున్న తాగునీటి ఇక్కట్లను తీర్చాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. నంద్యాల జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంత పరిధిలో శ్రీశైలం, ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి, నందికొట్కూరు, గిద్యాల, బండి ఆత్మకూరు, చాగలమర్రి, ఆళ్లగడ్డ, రుద్రవరం, వెలుగోడు, జూపాడుబంగ్లా, మహానంది మండలాల పరిధిలో 42 చెంచు గూడేలు ఉన్నాయి. అందులో 8,160 మంది గిరిజనులు, 1682 జాబ్ కార్డులుండగా 3,272 మందిఉపాధి కూలీలు పని చేస్తున్నారు. వీరంతా అటవీ ఉత్పత్తులపై ఆధారపడి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఏప్రిల్, మే నెలల్లో చాలా చెంచు గూడేల్లో చెంచులు తాగునీటికి ఇబ్బందులు పడ్డారు. గూడేల్లో చేతి పంపులు మరమ్మతులకు గురి కావడం, కొత్తపల్లి మండలంలోని అటవీ ప్రాంత పరిధిలో ఉండే బలపాలతిప్ప, జానాల గూడేలతోపాటు పెచ్చెర్వు, ఎదురుపాడు, ఎర్రగుంట్ల వంటి గూడేల్లో సోలార్ ద్వారా ట్యాంకులు ఏర్పాటు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఫలితంగా చెంచులు గ్రామాలు, గూడేల శివారు ప్రాంతాల్లోని వ్యవసాయ బావులు, కుంటలను ఆశ్రయించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు, ఎర్రగుంట్ల చెంచు గూడేల్లో మంచి నీటి కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ గూడేల్లో పది రోజులుగా మంచి నీరు రావడం లేదు. ఎదురుపాడు గూడెంలో ఏర్పాటు చేసిన సింథటిక్ ట్యాంక్ పగిలిపోవడంతో నీటికి ఇబ్బందులు పడుతున్నారు.

# జూలై 7 తర్వాతే తెలంగాణ

## తేల్చి చెప్పిన ప్రియాంక



న్యూఢిల్లీ, జూన్ 17, (న్యూస్ పల్స్) తెలంగాణ కాంగ్రెస్ నాయకుల ఉత్సాహంపై అగ్రనేత ప్రియాంక వధేరా గాంధీ నీళ్ళు జల్లారా? తాజాగా న్యూఢిల్లీలో ప్రియాంకతో భేటీ అయిన తర్వాత భువనగిరి ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట రెడ్డి చెప్పిన మాటలు అదే అంశాన్ని చాటుతున్నాయి. కర్నాటక ఫలితాలను తెలంగాణలో రిపీట్ చేస్తామని భావిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రకరకాల కార్యక్రమాలతో జనంలోకి వెళ్ళాలని తలపెట్టారు. ఇదివరకే సభలు, సమావేశాలను ఓవైపు కొనసాగిస్తూనే ఇంకోవైపు ఇతర పార్టీల్లోని అసంతృప్తులను చేర్చుకునే దిశగా టీపీసీసీ వ్యూహాన్ని అమలు చేస్తోంది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారపర్వం ముగిసిన వెంటనే హైదరాబాద్ నగరంలో ప్రియాంక సభను నిర్వహించే యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ వంటి హామీలను గుప్పించారు. ఇక తెలంగాణకు తరచూ అగ్రనేతల రాకపోకలుంటాయని మీడియాకు ఉప్పందించారు తెలంగాణ కాంగ్రెస్ నేతలు. దాంతో మీడియాలో రాహుల్, ప్రియాంక ఒకరు కాకపోతే మరొకరు వారం విడిచి వారం తెలంగాణకు వస్తారని, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంతోపాటు ప్రజాభిమానాన్ని చురగొంటారని కథనాలు రాసుకొచ్చాయి. అయితే, ఇదంతా జరిగి నెలన్నర కావొస్తోంది. ఇప్పటికి అగ్రనేతలెవరూ రాలేదు. కాకపోతే కర్నాటక విజయం తర్వాత కొన్ని సంస్థాగత మార్పులకు శ్రీకారం చుట్టింది ఏఐసీసీ. ఏఐసీసీ కార్యదర్శుల హోదాలో తెలంగాణ వ్యవహారాల ఇంచార్జులుగా వున్న వారిని మార్చి కొత్త వారిని నియమించింది. ఇక ఈక్రమంలో గత 90 రోజులుగా పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ శాసన సభాపక్షం నేత మల్లు భట్టివిక్రమార్కకు వెన్నుదన్నుగా ప్రియాంక రంగంలోకి దిగుతారని ప్రచారం జరిగింది. పాదయాత్ర ముగింపుగా ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన సభకు ప్రియాంక గాంధీని ఆహ్వానిస్తున్నట్లుగా చెప్పుకున్నారు. కానీ తాజాగా కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఢిల్లీ పర్యటన తర్వాత ఇదేదీ నిజం కాదన్నట్లు తేలిపోయింది. జూన్ నెలలో ప్రియాంక తెలంగాణకు రావడం లేదని తేలిపోయింది. అటు రాహుల్ గాంధీ ఏమో అమెరికా పర్యటనలో వున్నారు. ఆయనా వచ్చే ఛాన్స్ లేదు. ఇటు ప్రియాంక జులై 7 తర్వాత తెలంగాణకు వస్తానని చెప్పారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. దాంతో భట్టి పాదయాత్ర ముగింపు సభకు అగ్రనేతలెవరూ వచ్చే అవకాశాలు లేనట్లేనని పరిశీలకులు అంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఉత్సాహంపై ప్రియాంక నీళ్ళు జల్లినట్లేనని గాంధీభవన్ వర్గాలు చెప్పుకుంటున్నాయిఇక్కడ ఓ ఆసక్తికరమైన అంశం కనిపిస్తోంది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనను కలిసినపుడు మీ సోదరుడు పార్టీలోకి వస్తున్నారా అని ప్రియాంక అడిగినట్లు తెలుస్తోంది. దీనికి సమాధానంగా అందరూ పార్టీలోకి వస్తారంటూ నర్మగర్భ సమాధానం చెప్పారు వెంకటరెడ్డి. ఈ లెక్కన కొంతకాలంగా బీజేపీలో అంతగా యాక్టివ్‌గా లేని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిరిగి సొంతగూటికి చేరుకుంటారా అన్న సందేహం మొదలైంది. ఈ అంశాన్ని పక్కన పెడితే తెలంగాణలోను కర్నాటక ఫార్ములాను అమలు పరిచే ఉద్దేశంతో కాంగ్రెస్ అధినాయకత్వం వున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ వ్యవహారాలను మరీ ముఖ్యంగా ఎలెక్షన్ మేనేజ్‌మెంటును కర్నాటక పీసీసీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి డికే శివకుమార్‌కు కట్టబెడుతున్నట్లు వార్తలొస్తున్నాయి. మనీ సర్దుబాటు దగ్గర నుంచి ఆపరేషన్ ఆకర్ష నిర్వహణ దాకా డికే సిద్ధహస్తుడని పేరుంది. ఈ ఉప్పందడంతోనే తెలంగాణ కాంగ్రెస్ నేతలు పలువురు బెంగళూరుకు క్యూ కట్టినట్లు తెలుస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇదివరకే నాలుగు సార్లు బెంగళూరు వెళ్ళి వచ్చారు. పొన్నం ప్రభాకర్ లాంటి వారు సైతం అదే పనిలో వున్నారు. ఇక ఆశ్చర్యమేమిటంటే తెలంగాణలో రాజకీయ అదృష్టాన్ని వెతుక్కుంటూ ఏపీలోని కడప నుంచి వచ్చిన షర్మిల సైతం రెండు సార్లు బెంగళూరు వెళ్ళి డికేని కలిసి వచ్చారు. దాంతో ఆమె తన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తున్నారని కథనాలు వచ్చాయి. దానిని ఆమె తిరస్కరించినా ఆ ఊహాగానాలకు తెరపడకపోవడం విశేషం. తన తండ్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఆప్తుడవడం వల్లనే తాను డికేని కలిసినట్లు షర్మిల చెప్పుకుంటున్నారు. అయితే, తన సోదరుడు, ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డితోపాటు షర్మిలకు బెంగళూరులో భారీ ఎత్తున ఆస్తులున్న విషయం ఇక్కడ ప్రస్తావనార్హమేనని చెప్పుకోవాలి.కర్నాటకలో యూజ్ చేసి, మంచి ఫలితాలు రాబట్టిన మరో ఫార్ములాను తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వాడుకునే అవకాశం వున్నట్లు వెంకటరెడ్డి మాటల్లో వెల్లడైంది. ఎన్నికలకు చాలా ముందుగానే దాదాపు 50 నుంచి 60 శాతం అభ్యర్థుల పేర్లను ఖరారు చేయడం ద్వారా వారు వారి నియోజకవర్గంలో చాలా ముందుగానే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకునే వెసులుబాటు కల్పించాలని పార్టీ హైకమాండ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు 2 లేదా 3 నెలల ముందే 60 శాతం సీట్ల ప్రకటన ఉంటుందని వెంకటరెడ్డి.. ప్రియాంకతో భేటీ తర్వాత చెప్పారు. ఇక అగ్రనేతల పర్యటనల విషయంలోను ప్లానింగ్ జరుగుతున్నట్లు బోధపడుతోంది. 3 నెలల్లో తెలంగాణలోని 33 జిల్లాల్లో పర్యటించేలా రాష్టానికి సమయం కేటాయించాలని ప్రియాంకను తాను కోరినట్లు వెంకటరెడ్డి చెబుతున్నారు. జులై 7 తర్వాత తెలంగాణకు వస్తానని ప్రియాంక.. వెంకటరెడ్డి ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఓకే చెప్పినట్లు భావించాలి.

ఇక చేరికల విషయంలో టీపీసీసీ ప్లానింగ్ పక్కాగా కనిపిస్తోంది. అయితే, బోలెడు ఆశలు పెట్టుకున్న ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంకా ఎటూ తేల్చకపోవడంపై టీపీసీసీ నేతలు లోలోపల టెన్షన్ పడుతున్నా.. పైకి మాత్రం గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. పొంగులేటితోపాటు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని, కేవలం సభ నిర్వహన తేదీపైనే ఇంకా క్లారిటీ రావడం లేదని చెబుతున్నారు. అయితే, జూన్ 14వ తేదీనే తాను ఏ పార్టీలో చేరేది వెల్లడిస్తానని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత వారం చెప్పారు. కానీ ఆ తేదీ దాటిపోయినా ఆయన నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. తాజాగా ఆయన ఏం ఆలోచన చేస్తున్నారన్నదానిపై కాంగ్రెస్ నేతలతోపాటు బీజేపీ నేతలు కూడా ఆత్రంగా ఎదురు చూస్తున్నారు.

## 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తెలంగాణ వర్సిటీ వీసీ రవీందర్ గుప్తా



హైదరాబాద్: నిజామబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ దాచేపల్లి రవీందర్ గుప్తా ఏసీబీకి పట్టుబడ్డారు. పరీక్ష కేంద్రం (ఇఏర్పాటుకు రూ.50 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు రెడ్‌హాండెడ్‌గా చిక్కారు. హైదరాబాద్‌లోని తార్నాకలో ఉన్న తన నివాసంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లాలోని భీమ్‌గల్‌లో పరీక్షా కేంద్రం ఏర్పాటుకు రవీందర్ గుప్తా లంచండ డిమాండ్ చేశారు. దీంతో ఆయన అడిగిన మొత్తాన్ని నిర్వాహకులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ప్రస్తుతం ఆయన నివాసంలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు.గతకొన్ని రోజులుగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. వర్సిటీ రిజిస్ట్రార్ నియామకం విషయంలో పాలకమండలితో వీసీకి తలపడిన విషయం తెలిసిందే. అయితే వర్సిటీలో పరిస్థితులు రోజురోజుకూ ప్రతికూలంగా మారుతుండటంతో వీసీ వెనక్కి తగ్గారు. రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ యాదగిరిని నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. అయితే తాజాగా వీసీ రవీందర్ గుప్తా లంచం తీసుకుంటూ ఏసీబీకీ పట్టుబడటం గమనార్హం.

### చేతివృత్తుల రుణాలను స్వర్ణకారులు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి చేతివృత్తుల వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లభించే రాయితీతో కూడిన రుణాలను స్వర్ణకారులందరు సద్వినియోగపరచుకోవాలని ఎం ఎస్ ఎం ఈ అసిస్టెంట్ డైరెక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ అన్నారు. ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని వివిధ బ్యాంక్ అధికారులతో స్వర్ణకారులతో స్థానిక సిరి ఫంక్షన్ హాల్లో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న చేతివృత్తులదారులను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సబ్సిడీ రుణాలను అందిస్తున్నారని, అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లభించే సబ్సిడీ రుణాలను అందించడానికి తమ వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ మేనేజర్ మధుసూదనాచారి, బి ఐ ఎస్ హాల్ మార్క్ ప్రతినిధులు ప్రశాంతి, తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణచారి, పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగు శ్రీనివాస్

## రెస్టారెంట్ లో బిల్లు కట్టకుండా జారుకున్న ట్రంప్.. నెట్టింట ట్రోల్స్



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరచూ ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటూనే ఉంటారు. తన నోటి దురుసు, ప్రవర్తనతో నిత్యం విమర్శల పాలవుతుంటారు. తాజాగా ట్రంప్ విషయంలో మరోసారి అలానే జరిగింది. ఇటీవల ఓ హోటల్ ను సందర్శించిన ట్రంప్.. బిల్లు కట్టకుండానే వెళ్లిపోయారట.అధికారిక రహస్యాల దస్త్రాలను తన ఇంట్లో దాచారన్న కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న ట్రంప్.. మంగళవారం మియామీ లోని ఫెడరల్ కోర్టుకు హాజరయ్యారు. తిరుగుప్రయాణంలో స్థానికంగా ఉన్న ఓ రెస్టారెంట్ ను సందర్శించారు. అక్కడున్న వారు ట్రంప్ ను చూసి మాజీ అధ్యక్షుడిని చుట్టుముట్టారు. జూన్ 14న ట్రంప్ పుట్టినరోజు ఉండటంతో ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడున్న వారందరికీ ట్రంప్ ఫ్రీగా ఫుడ్ ఆఫర్ చేశారు. అనంతరం బిల్లు చెల్లించకుండానే అక్కడి నుంచి జారుకున్నట్లు కొందరు తెలిపారు. దీంతో, ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. నెటిజన్లు ట్రంప్ ను ట్రోల్ చేయడం మొదలు పెట్టారు.ఈ వార్తలను ట్రంప్ ప్రతినిధి ఖండించారు. ట్రంప్ వెళ్లిపోయిన తర్వాత రెస్టారెంట్ లోని వారంతా కూడా ఫుడ్ ఆర్డర్ చేయకుండానే వెళ్లిపోయారని తెలిపారు. అద్భుత ఆతిథ్యమిచ్చిన రెస్టారెంట్ నిర్వాహకులకు ట్రంప్ ధన్యవాదాలు చెప్పారని అన్నారు. మరోమారు కచ్చితంగా ఆ రెస్టారెంట్‌ను ట్రంప్ సందర్శిస్తారని వివరించారు.

## పోలీసులపై రాళ్లు రువ్విన గుంపు.. ఒకరు మృతి, పలువురికి గాయాలు..

జునాగడ్: గుజరాత్‌లోని జునాగడ్‌లో జరిగిన తాజా హింసాత్మక(ఏబీనిజీణజీటష్ట్ర లతినీశ్రీవనిఇవ) ఘటనలో ఓ వ్యక్తి మరణించాడు. రాళ్లు రువ్విన ఘటనలో ఓ కొందరు పోలీసులు గాయపడ్డారు. అక్రమ రీతిలో నిర్మించిన మసీదును తొలగించేందుకు యాంటీ ఎంక్రోచ్మెంట్ డ్రైవ్ చేపట్టారు. ఆ సమయంలో ఘర్షణలు తలెత్తాయి. నిరసన చేపడుతున్న స్థానికులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. గుంపును చెదరగొట్టేందుకు లాఠీఛార్జ్‌కు దిగారు. నగరంలోని మేజెవాడి గేటు వద్ద నిర్మించిన మసీదుకు వారం క్రితమే జునాగడ్ మున్సిపల్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చినట్లు ఎస్పీ రవి తేజ తెలిపారు. ఆ నిర్మాణానికి సంబంధించిన డాక్యుమెంట్లను అయిదు రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు.




# కొత్తగూడెం కాంగి'రేస్'లో ఉండేది ఎవరు?

కొత్తగూడెం 'కొత్తగూడెం' టికెట్‌పై రోజుకో ప్రచారం సాగుతోంది. మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు కు దాదాపు టికెట్ కన్ఫర్మ్ అయిందన్న లీకులతో ఆశావహుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. స్థానికత అంశం తెరపైకి తీసుకొచ్చి టికెట్ నాదంటే నాది అన్న ఆశావహులు ఎప్పటినుండో క్యాడర్ ను కాపాడుతున్న స్థానికులమైన తమలో ఎవరో ఒకరికి టికెట్ ఇవ్వకుండా వలస నేత పోట్ల నాగేశ్వరావుకు టికెట్ ఇస్తే ఎలా అంటూ మదనపడుతున్నారు. ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పనిచేస్తామంటూ అధిష్టానానికి తమ నిర్ణయాన్ని తెలియజేస్తున్నారనే సమాచారం ఉన్నప్పటికీ లోలోపల మదన పడుతున్నట్టు తెలుస్తుంది. అధిష్టానం నుండి స్పష్టమైన హామీ వచ్చాకే కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న పోట్ల నాగేశ్వరావు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సర్వేలో కూడా తనకు అనుకూలంగా ఫలితాలు వస్తాయని అందుకు గతంలో తాను చేపట్టిన పనులు, ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతూ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలు, టీపీసీసీ పిలుపుతో చేస్తున్న ఆందోళనలు ఇవ్వన్నీ కూడా తనకు అనుకూలంగా ఉంటాయనే ధీమా వ్యక్తం చేస్తున్నారు.కొత్తగూడెం కాంగ్రెస్ టికెట్ అంశం రోజుకో మలుపు తిరుగుతోంది. కొన్ని రోజులుగా ఎమ్మెల్యే టికెట్‌పై ఉత్కంఠ సాగుతోంది. ఇప్పటికే ఎడవల్లి కృష్ణ, నాగా సీతారాములు, మోత్కురి ధర్మారావు ఆశావాహులుగా ఉండగ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన పోట్ల నాగేశ్వరావు కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ఉన్నా అంటూ వీరికి ఝలక్ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు, హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ రావు, పొత్తులు ఉంటే సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు లలో ఎవరు

## ఆశావాహులకు 'పోట్ల' పోటు తప్పదా?

బరిలో ఉన్న వారిని ఎదుర్కొవడం మాములు విషయం కాదు. 2009, 2014, 2018 ఎన్నికల్లో వరుసగా ఓటమి పాలైన ఎడవల్లి కృష్ణ గ్రాఫ్ కూడా దారుణంగా పడిపోయింది 2009 లో 38 వేలకు పైగా ఓట్లు సాధించిన ఎడవల్లి కృష్ణకు 2018లో కేవలం 5,520 ఓట్లు దక్కడం ఆయన డౌన్ ఫాల్ ను స్పష్టం చేస్తుంది. పార్టీ సేవా కార్యక్రమాలతో పాటు వారసత్వంగా వచ్చిన కాంగ్రెస్ భావజాలం, సేవా కార్యక్రమాల ద్వారా నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ ను కాపాడుతు వస్తున్న నాగా సీతారామలుకు నియోజకవర్గంలో మంచి గుర్తింపు ఉన్నప్పటికీ ఆయన సేవలను ఇంకో రూపంలో వాడుకోవాలని ఇప్పుడు కాకపోయినా రాబోయే ఎన్నికల్లో నాగా సీతారాములు కు అవకాశం ఇవ్వొచ్చనే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్టు సమాచారం.ఆశావహులు టికెట్ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసిన సర్వే ఫలితంగానే టికెట్ ఇస్తామంటూ స్పష్టం చేసిన ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి పోట్ల నాగేశ్వరావు వైపే మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. టీఆర్ఎస్‌ను వీడి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పోట్ల నాగేశ్వరావు కొత్తగూడెం ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని హామీ ఇచ్చిన తర్వాతే నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు ముమ్మరం చేసారని ఆయన అనుచరులు చెబుతున్నారు. నియోజకవర్గానికి చెందని పోట్ల నాగేశ్వరావు కు కొత్తగూడెం టికెట్ ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వొద్దని కొందరు అధిష్టానం పెద్దల వద్ద తమ గోడు వెళ్ళబోసుకున్నపటికి అధిష్టానం మాత్రం ఎవ్వరికి టికెట్ ఇచ్చినా అందరు సమిష్టిగా కలిసి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం పనిచేయాలని చెప్పినట్టు సమాచారం. గెలిచే వారికే టికెట్‌కాంగ్రెస్ అధిష్టానం మాత్రం ఎవరు ఎన్ని చెప్పిన కర్ణాటక విజయసూత్రాన్ని తెలంగాణలో అమలు చేసే విషయంలో పక్కా ప్లానింగ్ తో ఉందని సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలనే రేసులో నిలిపేందుకు సన్నద్ధం అయిందన్న విషయం అందరికి తెలిసేలా చేశారు. ఇదిలా ఉంటే కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు పోట్ల నాగేశ్వరావు కు టికెట్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలుస్తుంది. అధిష్టానం మదిలో ఏముందో..?కానీ కొత్తగూడెం ఎమ్మెల్యే టికెట్ విషయంలో అధిష్టానం మదిలో ఏముందో తెలియక ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న నేతలు, కాంగ్రెస్ శ్రేణులు సతమతం అవుతున్నారు. టికెట్ ఎవరికి దక్కుతుందో ముందే చెబితే వారి వెంట నడిచేందుకు ఇన్నాళ్లు తటస్థంగా ఉన్న నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది. గతంలో లాగ కాకుండా ఎన్నికలకు కనీసం 3 నెలల ముందైనా అభ్యర్థిని ప్రకటిస్తే బాగుంటుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఉగాండాలో దారుణం.. పాఠశాలపై తిరుగుబాటుదారుల దాడిలో 25 మంది మృతి



జునాగడ్: ఆఫ్రికా దేశం ఉగాండాలో దారుణం చోటు చేసుకుంది. అలైడ్? డెమొక్రటిక్? ఫోర్స్? (ఏడీఎఫ్?)కు చెందిన సాయుధ తిరుగుబాటుదారులు.. పశ్చిమ ఉగాండాలో మారణహోమం సృష్టించారు. కాంగో సరిహద్దు సమీపంలోని ఎంపాండ్వే పట్టణంలోని ఓ పాఠశాలపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 25 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు.'ఏడీఎఫ్ కు చెందిన సాయుధ తిరుగుబాటుదారులు లుబిరిరా సెకండరీ పాఠశాల పై దాడులు జరిపారు. పాఠశాలకు చెందిన డార్మిటరీని కాల్చేశారు. ఫుడ్? స్టోర్ ను కూడా దోచుకున్నారు. ఇప్పటివరకు 25 మంది మృతదేహాలను వెలికితీశాము. మరో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించాం' అని ఉగాండా పోలీసు శాఖ ప్రతినిధి ఫ్రెడ్ ఎనాంగే వెల్లడించారు. దాడి అనంతరం తిరుగుబాటుదారులు కాంగో దేశంలోని విరుంగా జాతీయ పార్కు దిశగా పారిపోయినట్లు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు అన్ని విధాలుగా కృషిచేస్తున్నట్టు చెప్పారు.తూర్పు ఉగాండాలో 1990వ దశకంలో ఈ ఏడీఎఫ్? పుట్టుకొచ్చింది. 1986 నుంచి అక్కడ అధికారంలో ఉన్న ఉగాండా అధ్యక్షుడు యోవెరీ ముసెవెని పాలనను ఏడీఎఫ్ వ్యతిరేకిస్తోంది. 2001లో ఉగాండా సైన్యం చేతిలో ఓటమి తర్వాత.. డీఆర్?సీలోని నార్త్? కివు రాష్ట్రంలో రీలొకేట్?? అయ్యింది. అక్కడి నుంచి గత రెండు దశాబ్దాలుగా ఈ ఏడీఎఫ్? సభ్యులు కార్యకలాపాలు సాగిస్తున్నారు. వీరికి ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ తోనూ సంబంధాలు ఉన్నాయి. 2021లో ఉగాండా రాజధాని కంపాలాలో జరిగిన భీకర బాంబు దాడి ఈ ఏడీఎఫ్? పనేనని ఆరోపణలు ఉన్నాయి.

## ఒకే దగ్గర లంచ్ చేసిన ఆ ఇద్దరు కుబేరులు

పారిస్: ప్రపంచంలోని ఇద్దరు మేటి సంపన్నులు ఒకే దగ్గర విందులో పాల్గొన్నారు. టాప్ రెండు స్థానాల్లో ఉన్న ఎలన్ మస్క్, బెర్నార్డ్ అర్నాల్ట్‌లు శుక్రవారం పారిస్‌లో తమ కుటుంబసభ్యులతో కలిసి లంచ్ చేశారు. ఆ ఇద్దరు కుబేరుల సంపద సుమారు 470 బిలియన్ల డాలర్లు ఉంటుంది. టెస్లా సీఈవో మస్క్ తన తల్లి మేయి మస్క్‌తో, లుయిస్ విట్టాన్ సీఈవో బెర్నార్డ్ తన ఇద్దరు కుమారుడు ఆంటోయిన్, అలెగ్జాండర్ అర్నాల్ట్‌తో కలిసికట్టుగా లంచ్ చేశారు. ఆంటోయిన్ అర్నాల్ట్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీల్లో లంచ్‌కు చెందిన ఫోటోలు పోస్టు చేశారు. మస్క్ సంపద సుమారు 236 బిలియన్ల డాలర్లు కాగా, బెర్నార్డ్ సంపద 233 బిలియన్ల డాలర్లు. ఆ ఇద్దరి సంపద దాదాపు 470 బిలియన్ల డాలర్లు ఉంటుంది.



# టీ20 బ్లాస్ట్‌లో ఇరగదీస్తున్న సామ్ కర్రన్.. ఈసారి బంతితో విజృంభణ



టీ20 బ్లాస్ట్-2023లో ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ సామ్ కర్రన్ ఇరగదీస్తున్నాడు. ఈ సీజన్‌లో పలు మ్యాచ్‌ల్లో బ్యాట్‌తో రాణించిన కర్రన్..నిన్న (జూన్ 16) సోమర్‌సెట్‌తో జరిగిన మ్యాచ్‌లో బంతితో (4-0-26-5) చెలరేగాడు. ఫలితంగా అతను ప్రాతినిధ్యం వహించిన సర్రే టీమ్ 28 పరుగుల తేడాతో విజయం సాధించింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సర్రే.. విల్ జాక్స్ (60), ఆఖర్లో క్రిస్ జోర్డాన్ (12 బంతుల్లో 36 నాటౌట్; ఫోర్, 4 సిక్సర్లు) రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. సోమర్‌సెట్ బౌలర్లలో బెన్ గ్రీన్ 4, డేవీ 3, మ్యాట్ హెన్రీ, వాన్ డెర్ మెర్వ్ తలో వికెట్ పడగొట్టారు.అనంతరం బరిలోకి దిగిన సోమర్‌సెట్.. సామ్ కర్రన్ (5/26), క్రిస్ జోర్డాన్ (2/31), అట్కిన్సన్ (1/19) ధాటికి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 167 పరుగులకే పరిమితమై, ఓటమిపాలైంది. సోమర్ సెట్ ఇన్నింగ్స్‌లో టామ్ బాంటన్ (53), టామ్ అబెల్ (39) పర్వాలేదనిపించారు. ఐపీఎల్‌లో 18.50 కోట్లు పెడితే తేలిపోయాడు.. ఇక్కడేమో ఇరగదీస్తున్నాడుఐపీఎల్ 2023లో సామ్ కర్రన్‌పై పంజాబ్ కింగ్స్ 18.50 కోట్ల పెట్టుబడి పెడితే, అందులో పావు భాగానికి కూడా న్యాయం చేయలేకపోయాడు. అక్కడ బ్యాట్‌తో బంతితో తేలిపోయిన కర్రన్ స్వదేశంలో జరిగే టీ20 బ్లాస్ట్‌లో మాత్రం రెండు విభాగాల్లోనూ ఇరగదీస్తున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడిన కర్రన్.. ఓ ఫైఫర్ సాయంతో 12 వికెట్లు పడగొట్టి, బ్యాటింగ్‌లో 3 అర్ధసెంచరీల సాయంతో 252 పరుగులు చేశాడు. ఈ లీగ్‌లో కర్రన్ చేసింది తక్కువ పరుగులే అయినా, పలు మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ఆడాడు. అలాగే కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టి, తన జట్టు విజయాలకు దోహదపడ్డాడు.

# మరోసారి 'యెల్లో' జెర్సీ ధరించనున్న డుప్లెసిస్.. చెన్నై ఫ్రాంచైజీ కెప్టెన్‌గా



దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిస్ మరో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీతో మరోసారి జతకట్టాడు. అగ్ర రాజ్యం అమెరికా తొలిసారి నిర్వహిస్తున్న మేజర్ లీగ్ క్రికెట్ టీ20 టోర్నీలో డుప్లెసిస్ భాగం కానున్నాడు.ఈ టోర్నీలో చెన్నై సూపర్ కింగ్స్ కొనుగోలు చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ (టీఎస్కే) తరఫున ఆడనున్నాడు. అంతేకాకుండా జట్టుకు అతడే అతడే సారథిగా వ్యవహరించనున్నాడు.ఈ విషయాన్ని ట్విటర్ వేదికగా టెక్సాస్ సూపర్ కింగ్స్ వెల్లడించింది. ఇక ఇప్పటికే దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌లో సీఎస్‌కే కొనుగోలు చేసిన జోబర్గ్ సూపర్ కింగ్స్ జట్టుకు డుప్లెసిస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అదే విధంగా ఐపీఎల్‌లో కూడా చాలా సీజన్ల పాటు సీఎస్‌కేకు డుప్లెసిస్ ప్రాతినిధ్యం వహించాడు. ఈ క్యాష్‌రిచ్ లీగ్‌లో దాదాపు సీఎస్‌కే తరపున 100పైగా మ్యాచ్‌లు ఆడిన ఫాఫ్.. 2,935 పరుగులు చేశాడు.ఐపీఎల్‌లో ఫాఫ్ ప్రస్తుతం ఆర్సీబీ కెప్టెన్‌గా ఉన్నాడు. ఐపీఎల్-2023లో 14 మ్యాచ్‌లు ఆడిన డుప్లెసిస్.. 730 పరుగులు చేసి అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్లలో రెండో స్థానంలో నిలిచాడు. ఇక మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో డు ప్లెసిస్‌తో పాటు అంబటి రాయుడు, డ్వేన్ బ్రావో, మిచెల్ సాంట్నర్, డెవాన్ కాన్వే, డేవిడ్ మిల్లర్ వంటి స్టార్ క్రికెటర్లు టెక్సాస్ సూపర్ కింగ్స్ తరపున ఆడనున్నారు. కాగా ఎంఎల్‌సీ ఫస్ట్ సీజన్ జులై 13 నుంచి జూలై 30 వర?కు జరగనుంది.

# ఆఫ్ఘన్‌తో ఏకైక టెస్టు.. 546 పరుగులతో బంగ్లా గెలుపు; 21వ శతాబ్దంలో అతిపెద్ద విజయం



బంగ్లాదేశ్ తమ టెస్టు క్రికెట్ చరిత్రలో అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. అఫ్గానిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్టులో 546 పరుగుల తేడాతో అత్యంత భారీ విజయాన్ని మూటగట్టుకుంది.662 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్గన్ జట్టు 115 పరుగులకే కుప్పకూలింది. ఆఫ్గన్ చివరి బ్యాటర్ జహీర్ ఖాన్ రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో తస్కిన్ అహ్మద్ నాలుగు వికెట్లు తీయగా.. షోరిఫుల్ ఇస్లామ్ మూడు, మెహదీ హసన్ మిరాజ్, ఎబాదత్ హ్పసెన్‌లు చెరొక వికెట్ పడగొట్టారు.ఇక టెస్టు క్రికెట్‌లో పరుగుల పరంగా బంగ్లాదేశ్ జట్టుకు తొలి అతిపెద్ద విజయం కాగా.. ఓవరాల్‌గా మూడో అతిపెద్ద విజయం. కాగా 21వ శతాబ్దంలో బంగ్లాదేశ్‌దే అతిపెద్ద విజయం కావడం విశేషం. ఇంతకముందు 1928లో ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ 675 పరుగుల తేడాతో విజయం సాధించి తొలి స్థానంలో ఉండగా.. రెండో స్థానంలో ఆస్ట్రేలియా 562 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను(1932లో) ఓడించి రెండో అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. తాజాగా బంగ్లాదేశ్ ఇంగ్లండ్, ఆస్ట్రేలియాల తర్వాత పరుగుల పరంగా అతిపెద్ద విజయాన్ని నమోదు చేసి మూడో స్థానంలో నిలిచింది.అంతకముందు బంగ్లాదేశ్ తమ రెండో ఇన్నింగ్స్‌ను 425 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో(146 పరుగులు) మెరిసిన నజ్ముల్ హ్పసెన్ షాంటో రెండో ఇన్నింగ్స్‌లోనూ(124 పరుగులు) సెంచరీతో మెరవగా.. మోమినుల్ హక్ కూడా సెంచరీ(121 పరుగులు నాటౌట్) మార్క్ అందుకున్నాడు. అంతకముందు బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 382 పరుగులకు ఆలౌట్ కాగా.. అఫ్గానిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 146 పరుగులకే కుప్పకూలింది.అఫ్గానిస్తాన్: తొలి ఇన్నింగ్స్ : 146 ఆలౌట్‌రెండో ఇన్నింగ్స్: 115 ఆలౌట్‌బంగ్లాదేశ్: తొలి ఇన్నింగ్స్: 382 ఆలౌట్‌రెండో ఇన్నింగ్స్: 425/4 డిక్లేర్‌ఫలితం: 546 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ ఘన విజయం

# సరికొత్త చరిత్రకు కొద్ది దూరంలో.. యాషెస్ సిరీస్‌లో రికార్డులు బ్రేక్ చేయనున్న ఇద్దరు.. ఎవరంటే?



యాషెస్ సిరీస్ 2023 ప్రారంభమైంది. బర్మింగ్‌హామ్ వేదికగా ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది.టాస్ గెలిచిన ఇంగ్లండ్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్లు జేమ్స్ అండర్సన్, స్టువర్ట్ బ్రాడ్ ప్రత్యేక రికార్డులు నెలకొల్పే ఛాన్స్ ఉంది. అండర్సన్‌కు తన టెస్టు కెరీర్‌లో 700 వికెట్లు పూర్తి చేసే అవకాశం ఉంది. బ్రాడ్ 600 వికెట్లు కూడా పూర్తి చేయగలడు. ఇంగ్లండ్ తరపున టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో ఈ ఇద్దరూ అగ్రస్థానంలో ఉన్నారు.ఇంగ్లండ్ టీం తరపున టెస్టు ఫార్మాట్‌లో ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్‌గా అండర్సన్ నిలిచాడు. ఇప్పటి వరకు ఆడిన 333 ఇన్నింగ్స్‌ల్లో 685 వికెట్లు తీశాడు. 700 వికెట్లు పూర్తి చేసేందుకు అండర్సన్‌కు 15 వికెట్లు అవసరం. ఈసారి యాషెస్ సిరీస్‌లో ఈ స్థానం సాధించవచ్చు. అండర్సన్ తన కెరీర్‌లో 32 సార్లు ఐదు లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టాడు. 3 సార్లు 10 వికెట్లు పడగొట్టాడు.ఇంగ్లండ్ జట్టు తరపున ఎక్కువ వికెట్లు తీసిన లిస్టులో స్టువర్ట్ బ్రాడ్ రెండో స్థానంలో నిలిచాడు. అతను 299 ఇన్నింగ్స్‌లలో 582 వికెట్లు తీశాడు. బ్రాడ్‌కి 600 వికెట్లు పూర్తి చేయడానికి 18 వికెట్లు అవసరం. ఈ ఫార్మాట్‌లో 15 పరుగులకు 8 వికెట్లు పడగొట్టడం అతని అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. ఇక టెస్టు మ్యాచ్ గురించి చెప్పాలంటే, అతను అత్యధికంగా 11 వికెట్లు పడగొట్టాడు. ఈ ఫార్మాట్‌లో బ్రాడ్ 20 సార్లు ఐదు లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు తీశాడు. మూడు సార్లు 10 వికెట్లు పడగొట్టాడు.

# 'వరల్డ్‌కప్ ఆడతామో లేదో'.. పూటకో మాట మారిస్తే ఎలా?



పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ నజమ్ సేథీ రోజుకో మాట మారుస్తూ నిత్యం వార్తల్లో ఉంటున్నారు. ఆసియా కప్‌ను హైబ్రీడ్ మోడ్‌లో నిర్వహించేందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) ఒప్పుకున్న వెంటనే కృతజ్ఞత తెలుపుతూ ప్రత్యేక వీడియో రిలీజ్ చేసిన నజమ్ సేథీ తాజాగా వన్డే వరల్డ్‌కప్ ఆడడంపై ఒక ఆసక్తికర ప్రకటన చేశారు.అక్టోబర్-నవంబర్ నెలల్లో భారత్ వేదికగా జరగనున్న వన్డే వరల్డ్‌కప్‌కు అంతా సిద్ధమవుతుంది. పీసీబీ ప్రతిపాదన మేరకు పాక్ జట్టు తాము ఆడాల్సిన మ్యాచ్‌ల్లో ఎక్కువ భాగం సౌత్‌లోనే ఆడాల్సి ఉండగా.. భారత్-పాక్ మ్యాచ్ మాత్రం అహ్మదాబాద్ వేదికగా జరగనుంది. అయితే తాజాగా నజమ్ సేథీ భారత్‌లో జరగబోయే వన్డే వరల్డ్‌కప్ ఆడుతామా లేదా అనేది ఇప్పుడే చెప్పలేమంటూ పెద్ద బాంబ్ పేల్చారు.ఆసియా కప్ విషయంలో బీసీసీఐ అవలంభించిన వైఖరిని ఇప్పుడు పాక్ క్రికెట్ బోర్డు చేయనున్నట్లు సమాచారం. నిన్నటి ప్రెస్‌మీట్‌లో ఏసీసీకి కృతజ్ఞతలు తెలుపుతూనే.. "బీసీసీఐ పరిస్థితి అర్థమైందని.. వాళ్లు మా దేశంలో ఆడాలంటే ముందు వాళ్ల ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సిందే. కానీ ఇప్పుడున్న పరిస్థితుల దృశ్యా భారత్ పాక్‌లో మ్యాచ్‌లు ఆడేందుకు అనుమతించదు. అయితే మా పరిస్థితి కూడా ఇప్పుడు అదే. భారత్‌లో జరగబోయే వన్డే వరల్డ్‌కప్ ఆడాలంటే మా ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సిందే.ఐసీసీకి ఇదే వివరించాం. మేము అనుకున్న వేదికల్లో అహ్మదాబాద్ లేదు. కానీ భారత్‌తో మ్యాచ్ అక్కడే జరగనుంది. అయితే అహ్మదాబాద్‌లో ఆడాలా వద్దా అనేది తర్వాత ఆలోచిస్తాం. ముందు వన్డే వరల్డ్‌కప్ ఆడేందుకు ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ రావాలి. అప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేము. 2016లో భారత్ పాక్‌లో పర్యటించేందుకు ఆసక్తి చూపలేదు. కానీ అదే ఏడాది భారత్‌లో జరిగిన టి20 వరల్డ్‌కప్ ఆడేందుకు వెళ్లాం. అయితే ముందుగా అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్‌ను కలిశాం.ఆయన ఆడేందుకు అనుమతించడంతో ముందు మేము ఆడే మ్యాచ్ వేదికలను పరిశీలించడానికి ఒక స్పెషల్ టీం వెళ్లింది. కాగా అప్పట్లో మేము ఆడాల్సిన ఒక మ్యాచ్ వేదికను దర్మశాల నుంచి కోల్‌కతాకు మార్పించాం. ఆ తర్వాత భారత్‌కు పయనమయ్యాం. అందుకే ముందు వరల్డ్‌కప్ ఆడడంపై క్లియరెన్స్ రానివ్వండి.. అప్పుడు మేం ఆడాల్సిన వేదికలపై చర్చించుకుంటాం" అంటూ చెప్పుకొచ్చాడు.

# సత్తా చాటిన ఆంధ్ర అథ్లెట్స్.. స్వర్ణం నెగ్గిన జ్యోతి యర్రాజీ

భువనేశ్వర్: జాతీయ సీనియర్ అంతర్‌రాష్ట్ర అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు ఒక స్వర్ణ పతకం, ఒక కాంస్య పతకం లభించాయి.మహిళల 100 మీటర్ల విభాగంలో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి జ్యోతి యర్రాజీ విజేతగా నిలువగా... ట్రిపుల్ జంప్‌లో మల్లాల అనూష గౌడ్ (13.24 మీటర్లు) మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించింది.విశాఖపట్నం జిల్లాకు చెందిన జ్యోతి 100 మీటర్ల రేసును అందరికంటే వేగంగా 11.46 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. శ్రాబణి నందా (ఒడిశా; 11.59 సెకన్లు) రజతం, హిమశ్రీ రాయ్ (హరియాణా; 11.71 సెకన్లు) కాంస్య పతకం సాధించారు. తెలంగాణ అమ్మాయి నిత్య గాంధె (11.79 సెకన్లు) నాలుగో స్థానంలో నిలిచింది.మహిళల హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో నాలుగు ఈవెంట్లు (100 మీటర్ల హర్డిల్స్, హైజంప్, షాట్‌పుట్, 200 మీటర్లు) ముగిశాక తెలంగాణకు చెందిన అగసార నందిని 3450 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో ఉంది. నేడు మిగిలిన మూడు ఈవెంట్లు (లాంగ్‌జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్లు) పూర్తయ్యాక అత్యధిక పాయింట్లు సాధించిన అథ్లెట్ విజేతగా నిలుస్తుంది.



# నెలలో ఏఏ రోజులు ఎక్కువ గర్భాధారణ పొందే ఫలితాలను ఇస్తాయి?



రుతు రోజులలో గర్భధారణ అవకాశం? నెలవారీ (రుతు) రోజులలో, అండం శరీరం నుండి విడుదలవుతుంది, ఇక్కడ అండం మునుపటి నెల కోసం వేచి ఉంది మరియు కొత్త అండం విడుదల అవుతుంది. మొదట, గర్భాశయ లైనింగ్ (ఎండోమెట్రియం) తొలగించి శరీరం నుండి బహిష్కరించబడుతుంది. ఉత్సర్గ మొదటి రోజు మొదటి రుతు రోజు మరియు మూడు రోజుల్లో బయటకు వెళుతుంది. మూడవ రోజు నాటికి, శరీరంలోని ప్రొజెస్టెరాన్ మరియు ఈస్ట్రోజెన్ రసాలు మరింత స్రవిస్తాయి మరియు లైనింగ్ మరింత చురుకుగా ఉంటుంది. నాల్గవ రోజు, కొత్త అండాశయాలు అండాశయం నుండి విడుదలవుతాయి మరియు గర్భాశయంలో ఉంచబడతాయి. ఈ సందర్భంలో స్త్రీ చాలా ఎక్కువ మానసిక స్థితిని పొందుతుంది. అండం విడుదలయ్యాక, అండాశయంలో కొత్త అండాశయాలు ఏర్పడటం ప్రారంభమవుతాయి మరియు వచ్చే పద్నాలుగు రోజులు, అంటే వచ్చే నెలలో సిద్ధంగా ఉంటాయి. ఈ కార్యాచరణ రాబోయే రెండు రోజులలో గరిష్టీకరించబడుతుంది మరియు తరువాత మూడు రోజులు కొనసాగుతుంది. కాబట్టి నెలవారీ చక్రం ఐదు రోజులు కనిపించినప్పటికీ, శరీరంలో మందగించే ప్రక్రియ ఏడు రోజులు. ఈ సూచన శరీర ఉష్ణోగ్రత ద్వారా వ్యక్తీకరించబడుతుంది మరియు ఈ వ్యత్యాసాన్ని గమనించడం ద్వారా, మీ శరీరంలో ఏమి జరుగుతుందో మరియు ఏమి ఉందో డాక్టర్ మీకు ఖచ్చితంగా చెప్పగలరు. మీరు ఈ సమాచారాన్ని అర్థం చేసుకుంటే, రుతుస్రావం సమయంలో స్పెర్మ్ రావడం వల్ల గర్భం వచ్చే అవకాశాన్ని మీరు పరిగణించవచ్చు. రుతుస్రావం సమయంలో గర్భం సాధ్యం కాదు రుతుస్రావం సమయంలో గర్భం సాధ్యం కాదు దాదాపు ఖచ్చితంగా కాదు. కాబట్టి కొంతమంది మహిళలు ఈ సమయాన్ని అసురక్షితంగా భావిస్తారు. కానీ అరుదైన సందర్భాల్లో, గర్భాశయానికి చేరే స్పెర్మ్ వచ్చే నాలుగైదు రోజులు అండోత్సర్గము సిద్ధంగా ఉండటానికి అవకాశం నిరాకరించబడదు, అరుదుగా వచ్చే ఏడు రోజులు. అయినప్పటికీ అది మిలియన్ అయినప్పటికీ అది సాధ్యమే. కానీ గర్భం ధరించాలని కోరుకునే స్త్రీకి, పరిచయం లేకుండా సరైన రోజులు ఎదురుచూడటం తెలివైన పని. రుతుస్రావం తరువాత గర్భం రుతుస్రావం తరువాత గర్భం "ఈ సమయంలో, నేను వారానికి రెండు మూడు రోజులు ప్రయత్నించమని సూచిస్తాను, వీలైతే, ప్రతిరోజూ సెక్స్ లో పాల్గొనడం ప్రయత్నించండి" అని ప్రసూతి వైద్యుడు చెప్పారు. దీనికి కారణం ఇక్కడ ఉంది దీనికి కారణం ఇక్కడ ఉంది నెలలో ఏడవ రోజున, మీ జననేంద్రియాల నుండి శ్లేష్మం లాంటి ద్రవం కారుతున్నట్లు మీరు గమనించవచ్చు. రాబోయే కొద్ది రోజుల్లో కొద్దిగా తెల్లగా లేదా లేత పసుపు రంగులో వస్తుంది. గుడ్డు ఫలదీకరణానికి సిద్ధంగా ఉందని ఇది స్పష్టమైన సూచన. అండం పూర్తిగా విడుదలవుతుందని దీని అర్థం కాదు. కానీ విడుదల ప్రక్రియ బాగా జరుగుతోందని, త్వరలో అందుబాటులోకి వస్తుందని ఇది సూచన. వాస్తవానికి, ఈ స్రావం గర్భాశయానికి సమీపంలో స్పెర్మ్‌ను ఆకర్షిస్తుంది మరియు స్పెర్మ్ ఈ భాగాన్ని మరింత శ్లేష్మంగా మార్చడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. (గర్భాశయ శ్లేష్మం) గుర్తుంచుకో..గుర్తుంచుకో.. గుర్తుంచుకో. ఆ సమయంలో గుడ్డు విడుదల చేయకపోయినా, మీరు రుతు రోజుల ప్రయత్నాలతో వెంటనే గర్భం ధరించవచ్చు. దీనికి కారణం వచ్చే ఐదు రోజులు స్పెర్మ్ సజీవంగా ఉంటుంది. "ఈ సమయంలో గర్భం ఒక్కసారి మాత్రమే అని ఒక అధ్యయనం కనుగొంది, అనగా, వారి అండోత్సర్గముకి నాలుగైదు రోజుల ముందు గర్భం పొందిన జంటలు." ఉన్నారు సమకాలీన గర్భం ఈ సమయంలో ప్రయోజనకరంగా ఉంటుంది సమకాలీన గర్భం ఈ సమయంలో ప్రయోజనకరంగా ఉంటుంది గుడ్. ఈ సమయంలో అండం విడుదలకు సిద్ధంగా లేనప్పటికీ, గర్భధారణకు తక్కువ అవకాశం ఉంటుంది. కాబట్టి జంటలు ఈ సమయాన్ని తగిన విధంగా ఉపయోగించడం తెలివైనపని. అండోత్సర్గము సమయంలో గర్భం అండోత్సర్గము సమయంలో గర్భం గర్భవతి కావడానికి ఇది మంచి కాలం. మీ నెలవారీ తేదీ ఏమైనప్పటికీ, మీ తదుపరి నెలవారీ ప్రారంభానికి పద్నాలుగు రోజుల ముందు అండం విడుదల ప్రారంభమవుతుంది. ఇది ప్రారంభమైనప్పుడు, మీ శరీర ఉష్ణోగ్రత సగం డిగ్రీ వరకు పెరుగుతుంది. కానీ శరీర ఉష్ణోగ్రత పెరిగే వరకు వేచి ఉండకండి, ఎందుకంటే గుడ్డు విడుదలైన కొద్ది రోజులకే ఈ వ్యత్యాసం కనిపిస్తుంది. అండం విడుదలైన ఖచ్చితమైన రోజును వైద్యులు గుర్తించగలరు మరియు ఇరవై నాలుగు నుండి ముప్పై ఆరు గంటల ముగింపు సెషన్ అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. అండం విడుదలైనట్లు మరొక స్పష్టమైన సూచన జననేంద్రియాల నుండి వచ్చే శ్లేష్మం లాంటి ద్రవం. స్రావం చిక్కగా మరియు గుడ్డులోని తెల్లసొన జిగటగా ఉంటే ఆ రోజు మీకు ఉత్తమ సమయం. దీని కోసం, చూపుడు వేలిని జననేంద్రియాలలోకి చొప్పించి శ్లేష్మం సేకరించండి. వేలు తాకినప్పుడు మరియు సున్నితమైన థ్రెడ్ లా మీ చేతి వేళ్లు మరియు బొటనవేలు సులభంగా తెరవగలిగితే ఇప్పుడు ఈ సమయం బాగా అర్థం అవుతుంది. గర్భం కోసం సరైన సమయం గర్భం కోసం సరైన సమయం ఈ సమయంలో, స్పెర్మ్ గర్భాశయ శ్లేష్మానికి చేరుకుంటుంది మరియు అండం గుండా వెళుతుంది. మరియు అండం విడుదలైన పన్నెండు గంటలు మాత్రమే గర్భాశయంలో జీవించి ఉంటుంది. ఈ సమయంలో లభించే స్పెర్మ్ వేగవంతమైనది స్పెర్మ్ విడుదలైన నాలుగు నుండి ఆరు గంటలలోపు ఈదుతుంది, ఇది అత్యంత సమర్థవంతమైన స్పెర్మ్ గోళాలలో ఒకటిగా మారుతుంది. అధ్యయనాల ప్రకారం, ఈ రోజుల్లో, రోజువారీ సెక్స్ చేయడం వల్ల చాలా ప్రభావంతంగా గర్భం ధరించే అవకాశాలు పెరుగుతాయి. అలాగని ఎక్కువ సార్లు చేయడం కూడా మంచిది కాదు. గుడ్డు విడుదలైన తర్వాత గర్భం వచ్చే అవకాశం గుడ్డు విడుదలైన తర్వాత గర్భం వచ్చే అవకాశం ఈ కాలాన్ని లూటియల్ దశ అని కూడా అంటారు. సాధారణంగా ఈ కాలం పన్నెండు రోజులు మరియు కొన్ని సందర్భాల్లో పదహారు రోజులు. ఈ సమయంలో ప్రొజెస్టెరాన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి మరియు అండాశయాన్ని విడుదల చేయలేమని నిరంతరం సూచిస్తున్నాయి. గర్భాశయ శ్లేష్మం ఇప్పుడు పొడిగా ఉంటుంది, మరియు మరింత జిగట గోడ, ఎక్కువ కాలం స్పెర్మ్ ప్రవేశించదు. గర్భాశయంలో అండాశయాలు ఏర్పడటానికి ఆరు రోజులు పడుతుంది (ఒకటి ఉంటే). గర్భాశయం లోపలికి చేరుకున్న తరువాత, అండం కొత్త ఎండోమెట్రియంలో ఉంచబడుతుంది,అది ఇప్పుడు గర్భాశయంలో ఉంటుంది. అయినప్పటికీ, శరీరంలో హ్యూమన్ కోరియోనిక్ గోనాడోట్రోపిన్




(హెచ్‌సిజి) రసం పరిమాణం పెరుగుతుంది, రాబోయే వారంలో గర్భం గురించి స్పష్టమైన సూచనలు ఇస్తాయి. ఈ సమయంలో గర్భధారణ అవకాశాలు చాలా తక్కువ ఈ సమయంలో గర్భధారణ అవకాశాలు చాలా తక్కువ స్పెర్మ్ విడుదలైన వెంటనే, అండాన్ని చేరుకోగలిగితే గర్భం పొందే అవకాశం ఉంటుంది, లేకపోతే స్పెర్మ్ ఉత్పత్తి చేయకుండా నెలల్లోనే కరిగిపోతుంది మరియు తదుపరి అండం కోసం వేచి ఉండటం అవసరం. అందువల్ల, ఈ కాలం గర్భం ధరించడానికి ఇష్టపడని జంటలకు అనువైనది మరియు ఎటువంటి బాధ లేకుండా సంభోగాన్ని ఆస్వాదించవచ్చు. వరుస ప్రయత్నాల తర్వాత గర్భం

లేకపోతే వరుస ప్రయత్నాల తర్వాత గర్భం లేకపోతే పదేపదే ప్రయత్నించిన తర్వాత మీరు గర్భం పొందకపోతే గర్భం గురించి పెద్దగా చింతించకండి. ఎందుకంటే మీరు సెక్స్ చేసే రోజుల సంఖ్య మరియు మీ శరీరంలో వాస్తవానికి సంభవించే రోజుల సంఖ్యను లెక్కించడం మధ్య వ్యత్యాసం ఉండవచ్చు. లేదా మీరు లెక్కించడం ప్రారంభించిన రోజు కొన్ని రోజుల క్రితం ఉండవచ్చు. అందువల్ల, ఈ రోజుల్లో ఖచ్చితమైన సమాచారం పొందడానికి వైద్యుడి సలహా చాలా అవసరం. అలాగే, మీ స్పెర్మ్ గర్భధారణకు తగిన ఏకాగ్రతతో ఉండాలి (సాధారణ లీటరుకు 200 మిలియన్లు, గర్భధారణకు కనీసం 15 మిలియన్లు, లేదా స్ఖలనం కోసం 39 మిలియన్లు, గర్భం ధరించే అవకాశం తక్కువ. అందువల్ల స్పెర్మ్ ఆరోగ్యంగా ఉందని నిర్ధారించుకోవాలి. ప్రతి సంవత్సరం సంతానం పొందటానికి ప్రయత్నించే జంటలలో సగం మంది మాత్రమే మొదటి ఆరు నెలల కృషిని ఇస్తారు.

# ముఖాన్ని ప్రకాశవంతం చేయడానికి గ్రేప్ ఫేస్ మాస్క్‌లు

ద్రాక్షలో విటమిన్లు, ఖనిజాలు మరియు ఫ్లేవనాయిడ్లు, టానిన్లు మరియు రెస్వెరాట్రాల్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆరోగ్య లక్షణాలతో మరియు అవి మీ అందాన్ని కూడా కాపాడుతాయి, ఇంకా మంచిది ఏమిటి? స్వేచ్ఛా రాశులను ఎదుర్కోవడంలో ఇవి అద్భుతంగా ప్రభావవంతంగా ఉంటాయి మరియు యవ్వన మరియు ప్రకాశవంతమైన చర్మాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి. ద్రాక్షలో అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి.ద్రాక్షను ఉపయోగించడం వల్ల మీ చర్మాన్ని సూర్యరశ్మి నుండి రక్షించడానికి, ముడుతలను నివారించడానికి మరియు మీ చర్మం స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుంది. ఈ అద్భుతమైన పండు అన్ని రకాల చర్మాలకు అద్భుతమైన చర్మ ప్రక్షాళన ఏజెంట్‌గా ఇందులో ఆల్ఫా హైడ్రాక్సిల్ పుష్కలంగా ఉన్నాయి, ఇవి నివారించడానికి మరియు సహాయపడతాయి. చాలా ప్రయోజనాలతో, మీరు ఈ కాలపు ఫేస్ మాస్క్‌లను ంచవచ్చు.ముఖాన్ని ప్రక గ్రేప్ పే.స్ మాస్క్‌లుపొడి మరి యు గ్రేప్ ఫేస్ మరియు పొడి చర్మం కలిగి మీ కోసం ఖచ్చితంగా



చర్మానికి వర్తించవచ్చు. ఆమ్లాలు కూడా వెుంుటి వుంలనం నయం చేయడానికి అ ం ద ం వేస విలో కొన్ని పాత ( ఎ య ం తి ్ర శవంతం చేయడానికి చర్మం కోసం స్ట్రాబెర్రీ మాస్క్‌మీరు పొడి ఉంటే ఈ ఫేస్ మాస్క్ సరిపోతుంది. ద్రాక్ష మరియు స్ట్రాబెర్రీ వంటి చర్మానికి రెండు యాంటీఆక్సిడెంట్ పండ్లతో దీనిని తయారు చేస్తారు. కొన్ని స్ట్రాబెర్రీలను పట్టుకుని పెద్ద ముక్కలుగా కట్ చేసుకోండి. కొన్ని ద్రాక్షతో ఒక గిన్నెలో జోడించండి. మీరు గుజ్జు మిశ్రమం వచ్చేవరకు రెండు పదార్థాలను కలపండి. కాస్మెటిక్ బ్రష్ తో, ఈ మిశ్రమాన్ని మీ ముఖం మీద పూయండి మరియు సుమారు 15 నిమిషాలు ఆరనివ్వండి. ఇది పూర్తయ్యాక, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.జిడ్డుగల చర్మం కోసం ద్రాక్ష – ముల్తానీ మిట్టి ఫేస్ మాస్క్ఈ ఫేస్ మాస్క్ జిడ్డుగల చర్మం కోసం. మీకు కావలసిందల్లా కొన్ని నల్ల ద్రాక్ష మరియు ముల్తానీ పుదీనా. మొదటి దశ ద్రాక్షను మృదువైన పేస్ట్‌లో కలపడం. పేస్ట్‌ను ఒక గిన్నెలోకి బదిలీ చేసి, ఒక టీస్పూన్ ముల్తానీ మిట్టి, ఒక టీస్పూన్ రోజ్ వాటర్ మరియు ఒక టీస్పూన్ నిమ్మరసం కలపండి. అన్ని పదార్థాలను కలిపి ఫేస్ మాస్క్ మీద వర్తించండి. 10 – 12 నిమిషాలు ఆరబెట్టడానికి అనుమతించండి, తరువాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఉత్తమ ఫలితాల కోసం మీరు వారానికి మూడుసార్లు ఈ విధానాన్ని పునరావృతం చేయవచ్చు.కామన్ స్కిన్ కోసం టొమాటో – గ్రేప్ ఫేస్ మాస్క్ఈ ఫేస్ మాస్క్ టమోటాలు మరియు ద్రాక్షల యొక్క శక్తివంతమైన కలయిక, ఇది ముడతలు, చక్కటి గీతలు మరియు వయస్సు మచ్చలతో పోరాడగలదు. మీకు కావలసింది చిన్న సైజు టమోటా మరియు సుమారు 8 – 10 ద్రాక్ష. రెండు పదార్థాలు కొద్దిగా వరకు బ్లెండర్లో పేస్ట్ కలపడం . అప్పుడు ఈ పేస్ట్ ను మీ ముఖం మీద కాస్మెటిక్ బ్రష్ తో అప్లై చేయండి. మీ కళ్ళ నల్ల వృత్తాలు లేదా ఎండలో మచ్చలు ఉంటే, వాటిపై పేస్ట్ వేయండి. 15 నిమిషాలు ఆరనివ్వండి. మీ ముఖాన్ని చల్లటి నీటితో కడగాలి.పెరుగు – జిడ్డుగల చర్మం కోసం గ్రేప్ ఫేస్ మాస్క్ఇది చాలా తేలికగా లభించే పదార్థాలతో సృష్టించడానికి చాలా సులభమైన ఫేస్ మాస్క్. కావలసినవి ద్రాక్ష, పెరుగు మరియు నిమ్మరసం. మిక్సర్లో, కొంత ద్రాక్ష రసం ఉంచండి. అప్పుడు ఒక టేబుల్ స్పూన్ పెరుగులో కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. మీకు జిడ్డుగల చర్మం ఉంటే, నిమ్మరసం మాత్రమే జోడించండి లేదా నివారించండి. వాటిని బాగా కలపండి. పేస్ట్ ఏర్పడినప్పుడు, మిశ్రమాన్ని మీ చర్మంపై పూయండి మరియు 10 నిమిషాలు ఆరనివ్వండి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి.ద్రాక్ష – హనీ ఫేస్ మాస్క్రెగ్యులర్ వాడకం ద్వారా స్పష్టమైన చర్మాన్ని నిర్ధారించే మరో సరళమైన మరియు సులభమైన ఫేస్ మాస్క్ ఇది. బ్లెండర్లో, కొన్ని ద్రాక్షలను పిండి వేయండి. ద్రాక్ష గుజ్జును ఒక గిన్నెకు బదిలీ చేసి, దానికి ఒక టేబుల్ స్పూన్ తేనె జోడించండి. దీన్ని బాగా కలపండి మరియు మీ చేతివేళ్లతో మీ ముఖం మీద రాయండి. శుభ్రం చేయుటకు ముందు 20 నిమిషాలు ఆరబెట్టండి. ఇది మంచి పాతకాలపు ఫేస్ మాస్క్, ఇది అన్ని చర్మ రకాలకు ఉపయోగపడుతుంది.బొప్పాయి – గ్రేప్ ఫేస్ మాస్క్పొడి ఫేస్ కోసం ఈ ఫేస్ ప్యాక్ చాలా బాగుంది. బ్లెండర్లో, కొన్ని ద్రాక్షలను వేయండి, గుజ్జు చేయండి. తరవాత ఒక టేబుల్ స్పూన్ తేనె మరియు ఒక టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జు జోడించండి. బొప్పాయి బాగా పండినట్లు చూసుకోండి. ఈ మిశ్రమానికి అవసరమైన విధంగా రోజ్ వాటర్ వేసి బాగా కలపాలి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి కొద్దిసేపు ఆరనివ్వండి.పాలు – గ్రేప్ ఫేస్ మాస్క్మిక్సర్లో కొన్ని ద్రాక్షలను కలపండి మరియు గుజ్జు చేయండి. తరువాత ఒక టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్, అర టేబుల్ స్పూన్ పాలు మరియు అర టేబుల్ స్పూన్ బేకింగ్ సోడా వేసి బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని మీ చేతివేళ్లపై మసాజ్ చేసి ఐదు నిమిషాలు అలాగే ఉంచండి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇది సహజమైన ముఖ ప్రక్షాళన.క్యారెట్ – గ్రేప్ ఫేస్ మాస్క్ఈ ఫేస్ ప్యాక్ చేయడానికి మీరు క్యారెట్ జ్యూస్‌లో పిండి వేయాలి. ఒక గిన్నెలో, కొన్ని ద్రాక్ష గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ వెన్న, ఒక టేబుల్ స్పూన్ బియ్యం పిండి మరియు ఒక టేబుల్ స్పూన్ క్యారట్ జ్యూస్ కలపాలి. అవి నునుపైన పేస్ట్ అయ్యేవరకు కదిలించు. ఈ మిశ్రమాన్ని మీ చర్మంపై సమానంగా రాయండి. ప్రక్షాళన చేయడానికి ముందు అరగంట పాటు అలాగే ఉంచండి

# ఇంట్లో ఈ పదార్థాలు ఉండటం వల్ల గర్భిణి కడుపులో ఉన్న బిడ్డకు ప్రమాదకరం..!

ఒక ఇంట్లో కొత్తగా మిరో వ్యక్తి రాభోతున్నాడంటే ఇక ఆ ఇంట్లో మొత్తం కుటుంబ సభ్యులకు ఒక పండగ వాతావరణం ఏర్పడుతుంది. ఈ విషయం చాలా మందిని సంతోషపరుస్తుంది. మాతృత్వం స్త్రీ పునర్జన్మ లాంటిది. ప్రతి తల్లి మంచి తెలివితేటలు, బలం మరియు మంచి ఆరోగ్యం ఉన్న తన బిడ్డ పుట్టాలని కలలు కంటుంది. ప్రతి అమ్మాయి తాను ప్రసవించడానికి సిద్ధంగా ఉందని తెలుసుకున్నప్పుడు శిశువు ఆరోగ్యం గురించి అన్ని విధాలుగా శ్రద్ధ వహించడం ప్రారంభిస్తుంది. తల్లిదండ్రులు కెఫిన్, ఆల్కహాల్ మానుకోవడం, మంచి జీవనశైలిని అవలంబించడం మరియు పోషకమైన ఆహారం తీసుకోవడం వంటి అన్ని రకాల విషయాలను జాగ్రత్తగా చూసుకోవాలి.అందరికీ తెలిసినట్లుగా, గర్భిణీ స్త్రీలు ఇంట్లో అన్ని వస్తువులను కలిగి ఉండటం సురక్షితం కాదు. ఎడ్వర్డ్ వయా కాలేజ్ మరియు వర్జీనియాలోని కాలేజ్ ఆఫ్ మేరీల్యాండ్‌లో ఇటీవల జరిపిన పరిశోధనలలో సాధారణంగా ఉపయోగించే కొన్ని ఇంట్లో తయారుచేసిన ఉత్పత్తుల కలయికతో వచ్చే వాసనలు మరియు ఇతర లోపాలతో ముడిపడి ఉండవచ్చని సూచించింది, ఈ రసాయనాలకు తల్లి తనను తాను బహిర్గతం చేస్తే




పుట్టబోయే పిల్లల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. మీరు తెలుసుకోవలసిన కొన్ని విషయాలపై మేము మీకు కొంత సమాచారం తెలియజేస్తున్నాము. అవేంటో తెలుసుకోండి. ఆరోగ్యకరమైన గర్భాధారణ కాలం కలిగి ఉండండి... గోడలకు ఉపయోగించే పెయింట్ గోడలకు ఉపయోగించే పెయింట్ మీరు మీ ఇంటి గోడలను చిత్రించే ముందు ఇంట్లో గర్భిణీ స్త్రీ ఉంటే ఈ పనిని ఆపడం మంచిది. గోడలపై వేసే పెయింట్ శిశువు చాలా త్వరగా పుట్టడానికి(ప్రీబర్త్) కారణం కావచ్చు మరియు శిశువు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. గది సరిగ్గా వెంటిలేషన్ ఉండేలా చూసుకోండి. గదికి పెయింట్ ద్రావకాలు మరియు స్ప్రేలను వర్తించే ముందు జాగ్రత్తగా ఉండండి. గర్భిణీ స్త్రీలు ఉన్న ఇంట్లో ఇలాంటి వస్తువులను వాడకూడదు. ఇంట్లో అనివార్యమైన ఉపయోగం ఉంటే, వేరొకరి సహాయం పొందండి మరియు పనిని పూర్తి చేయండి. ఆ సమస్యకు దూరంగా ఉండండి. దోమలను చంపే స్ప్రేలు దోమలను చంపే స్ప్రేలు దోమ కాటు మరియు దోషాలతో పోరాడటానికి దోమలు అనువైనవి అయినప్పటికీ, అవి గర్భిణీ స్త్రీలకు మంచిది కాదు. అవి సురక్షితమైనవని చెప్పినప్పటికీ, ఇందులో తక్కువ మొత్తంలో ఆఇఖ సాంద్రతలు ఉంటాయి మరియు దానిలోని రసాయనాలు చర్మాన్ని దెబ్బతీస్తాయి మరియు శిశువు అభివృద్ధి చెందుతున్నప్పుడు వాటికి దూరంగా ఉండాలి.

# గర్భిణీ స్త్రీ కడుపులో శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపే సంకేతాలు ఇవి..



జీవిత భాగస్వామి జీవితంలో పిల్లల కోసం ప్లాన్ చేయడం జీవితంలో అతిపెద్ద నిర్ణయాలలో ఒకటి. తల్లి మరియు తండ్రి ఇద్దరూ అనేక విధాలుగా సర్దుబాటు చేయవలసిన సమయం ఇది. ఇది జీవనశైలి సర్దుబాటు, ఆర్థిక సర్దుబాటు లేదా మరేదైనా సర్దుబాటు కావచ్చు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే, మీరు చివరకు మీ బిడ్డ పుట్టుకకు సిద్ధంగా ఉంటే, మీరు మీ పిల్లల ఆరోగ్యం మరియు అభివృద్ధి గురించి ఆందోళన చెందుతారు. అయినప్పటికీ, మీరు మీ బిడ్డను నేరుగా చూడలేరు కాబట్టి, కడుపులోపల ఉన్న శిశువు గురించి ఆందోళన చెందడం సాధారణం. మీరు మొదటిసారి గర్భం ధరించి ఉంటే, మీరు రెట్టింపు ఆందోళన చెందుతారు. కడుపులో శిశువు ఎలా ఉందో, ఆరోగ్యం ఉందా లేదా ఇతర పరిస్థితులు మిమ్మల్ని కాస్త ఆందోళనకు గురిచేస్వేతుంది. ఎందుకంటే మీకు జీవితంలో మొదటి అనుభవం కాబట్టి.గర్భిణీ స్త్రీ కడుపులో శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపే సంకేతాలు ఇవి..అయినప్పటికీ, మీ కడుపులో మీ శిశువు ఆరోగ్యం మరియు అభివృద్ధిని డాక్టర్ తెలుసుకోగలిగేలా ఇప్పటికే అనేక పద్ధతులు (అల్ట్రాసౌండ్ వంటివి) ఉన్నాయి. కానీ ప్రతిరోజూ చేసే ప్రక్రియ కాదు, మీరు పరీక్ష కోసం డాక్టర్ వద్దకు వెళ్ళినప్పుడు మాత్రమే ఇది జరుగుతుంది. మీ శిశువు అభివృద్ధి గురించి ప్రతిరోజూ మీకు తెలియకపోవటం వల్ల మీరు తదుపరి వైద్యుడి వద్దకు వెళ్ళే వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదు. బదులుగా, గర్భిణీ స్త్రీ తన బిడ్డ ఆరోగ్యం గురించి మరియు శిశువు ఎలా అభివృద్ధి చెందుతుందో తెలుసుకోవచ్చు. అదేలాగో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం..మీరు గర్భవతి అయిన వెంటనే, మరుసటి సంవత్సరం వరకు మీరు ఏ కారణం చేతనైనా మీ బరువు గురించి ఆందోళన చెందకూడదు. మీ బరువు పెరుగుట మీరు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండవచ్చు. మీరు దాని కోసం సిద్ధంగా ఉండాలి. కానీ ఒకటి గుర్తుంచుకోండి. గర్భధారణ సమయంలో ఆరోగ్యకరమైన బరువు పెరగడం చాలా ముఖ్యం. ఒక అంచనా ప్రకారం, మీ 9 నెలల గర్భధారణ సమయంలో మీరు 13 నుండి 15 కిలోల బరువు పెరగాలి. ఇది సాధ్యమైతే, ఇది ఖచ్చితంగా మీ బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి సంకేతం. అయితే, ఈ ఇంతకంటే కొద్దిగా మించి ఉండవచ్చు. ఎందుకంటే గర్భధారణ సమయంలో బరువులో వ్యత్యాసం ఉండవచ్చు మరియు మీరు గర్భం ధరించే ముందు మీరు అధిక బరువు లేదా సన్నగా ఉన్నారా అనే దానిపై ఆధారపడి బరువు పెరుగుట ఒక స్త్రీ నుండి మరో స్త్రీకి మారుతుంది. బరువు తగ్గడానికి మీ డాక్టర్ మీకు ఏదైనా సలహా ఇచ్చి, మీరు దానిని సరిగ్గా అనుసరిస్తుంటే, మీ బిడ్డ మీ కడుపు లోపల ఆరోగ్యంగా పెరుగుతోందని అర్థం.






# హీరో నుంచి జీరో! ఎవరో ప్రేక్షకులకు తెలియదా?



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో భాగంగా రాజకీయ ఉపన్యాసాన్ని ఉద్దేశించి దర్శకుడు రాంగోపాల్ వర్మ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. 'నన్ను సీఎం చేయండి..ఒక్క ఛాన్స్ అంటూ పవన్ కళ్యాణ్ అభ్యర్థనపై వర్మ తనదైన శైలిలో ఎద్దేవా చేసారు. పవన్ కళ్యాణ్ కన్నీళ్లు పెట్టుకుంటూ అడుక్కుంటున్నారని.. ఆయన కులం వ్యక్తుల్లో.. అభిమానుల గుండెల్లో హీరోయిజం నుంచి జీరోయిజం కి వచ్చారని విమర్శించారు. దీంతో ఈ వ్యాఖ్యలపై పవన్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎవరు హీరో నుంచి జీరో అయ్యారో? తెలుసంటూ వర్మపై ఎటాకింగ్ దిగారు. కోట్లాది మంది అభిమానించే స్టార్ పవన్ కళ్యాణ్. నటుడిగా సినిమాలు చేసింది తక్కువే అయినా వ్యక్తిత్వం అభిమానుల గుండెల్లో దేవుడయ్యాడు. మెగాస్టార్ చిరంజీవి వెనుకున్నా ఆయన సహాయం కెరీర్ ఆరంభంలో తప్ప! మిగతా అన్ని సందర్భాల్లోనూ స్వయంగా ఎదిగిన నటుడు. గొప్ప మానవతా వాధిగా ప్రేక్షకుల్లో స్థానం సంపాదించారు.ఎంత ఎత్తుకి ఎదిగినా ఒదిగి ఉండే ఆ లక్షణం పీకే స్థాయిని అంతకంతకు పెంచుతుంది. ఆయన నిజంగా మనసు పెట్టి సినిమాలు చేస్తే బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సినిమా అని తెలియదా? నిజంగా ఆయన పాన్ ఇండియా సినిమా చేస్తే! దేశ వ్యాప్తంగా ఆయనకున్న ఫాలోయింగ్ తోనే కోట్ల వసూళ్లు సాధించగలరు. వందల కోట్ల బడ్జెట్ తో పీకేతో సినిమా నిర్మించడానికి ఎంతో మంది బడా నిర్మాతలు క్యూలో ఉన్నారు. ఆయన వ్యక్తిత్వం నచ్చి నటులు.. నిర్మాతలెంతో మంది స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారు. అలాంటి పవన్ కళ్యాణ్ ని జీరో అనడం వర్మ విజ్ఞతకే వదిలేయాలి. ఒక సారి వర్మ కెరీర్ సంగతి చూస్తే ఒకప్పుడు ఇండియాలోనే గ్రేట్ టెక్నీషియన్ గా వర్మకి పేరుంది. ఎన్నో హిట్ సినిమాలు తెరకెక్కించారు. ఎంతో మంది స్టార్లను డైరెక్ట్ చేసారు. మరి ఇప్పుడా పేరు ఏమైంది? ఇప్పుడా క్రేజ్ ఏమైంది? స్టార్ హీరో ఎవరైనా అతనికిప్పుడు పిలిచి అవకాశాలిస్తున్నారా? ఆ కోణంలో చూస్తే! హీరో నుంచి జీరో కి పడిపోయింది ఎవరు? ఆయనా? ఈయన ? అన్నది ఓసారి పరిశీలిస్తే తెలియదా? అంటూ పవన్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఆదిపురుష్ తప్పులు.. ఓం రామాయణం?




ఎంతో కాలం నుంచి అభిమానులు ఎదురు చూసిన ఆదిపురుష్ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. అయితే మూవీ విడుదలైనప్పటి నుంచి పాజిటివిటీ కంటే నెగిటివిటీ ఎక్కువగా వినపడుతోంది. వాల్మీకి రామాయణాన్ని దర్శకుడు ఓం రౌత్ వక్రీకరించి చూపించాడని విమర్శిస్తున్నారు. వాల్మికి రామాయణానికి భిన్నంగా సినిమా తీశారని ట్రోల్ చేస్తున్నారు.రామ లక్ష్మణులు బంగారు జింక కోసం వెళ్లిన సమయంలో రావణాసురుడు వచ్చి సీతాదేవిని ఎత్తుకువెళతాడు. కానీ ఈ సినిమాలో శ్రీరాముని ముందటే సీతను ఎత్తుకువెళ్లినట్లు చూపించారు. అంతేకాకుండా సీతను రావణాసురుడు భూమితో సహా ఎత్తుకువెళతాడు. కానీ ఈ మూవీలో ఏదో తాళ్లతో కట్టేసి తీసుకువెళ్లినట్లుగా చూపించారు. రాముడు సీతలను చాలా రకాలతో పిలవడం మనం విన్నాం. కానీ లక్ష్మణుడిని శేషు అని పిలవడం ఎప్పుడూ వినలేదు.ఇక రావణాసురిడి లంక బంగారంతో కలకలలాడుతూ ఉంటుంది. కుంభ కర్ణుడి వద్ద ఉన్న బంగారంతో రావణాసురుడి ఈ భవనాన్ని నిర్మించాడు అని చెబుతుంటారు. కానీ ఓం మాత్రం ఈ సినిమాలో లంకను ఓ భూత భంగళాలా చూపించాడు. ఇక కుంభకర్ణుడికి ఆంజనేయుడు కి మధ్య భయంకరమైన యుద్ధం జరిగినట్లు కూడా చూపించారు. వీరి మధ్య యుద్ధం జరిగినట్లు మనం ఎక్కడా వినపోవడం గమనార్హం.ఇంద్రజిత్ టాటూ ఆర్టిస్ట్ లా కనిపించాడు. ఇక బ్రహ్మ దేవుడు కూడా తన పేరును తాను బ్రహ్మ అని చెప్పుకోవాల్సి రావడం గమనార్హం. ఆంజనేయుడితో భారీ భారీ డైలాగులు చెప్పించడం కూడా ఓవర్ గా అనిపించింది. ఇక రావణాసురుడి వాహనంగా ఓ గబ్బిలాన్ని చూపించడం విశేషం. రావణ శివుడికి పరమ భక్తుడు. కానీ ఈ సినిమాలో ఎక్కడా ఆయన శివ భక్తుడిలా కనిపించలేదని కామెంట్స్ వినిపిస్తున్నాయి.ఇక గతంలో రాజమౌళి రామాయణం గురించి చెప్పిన వీడియోలను వైరల్ చేసి దానిని పట్టుకొని ఓం రౌత్ ని మరింత ట్రోల్ చేస్తున్నారు. రాజమౌళి రాముడి గురించి ఆంజనేయుడు లక్ష్మణుడి గురించి ఎంత గొప్పగా చెప్పాడు ఈ మాత్రం కూడా ఓం రౌత్ కూడా తెలీదా అని విమర్శిస్తుండటం విశేషం. బాహుబలిని రాముడి కథతో పోలుస్తూ ఆయన చెప్పిన విధానికి ఫిదా అవుతున్నారు.

# గేమ్ చేంజర్ ప్లాన్ ఏంటో అర్థం కావట్లేదు..!



ఆచార్య ఇచ్చిన స్ట్రోక్ తో మైండ్ బ్లాక్ అవగా దాని నుంచి త్వరగానే బయట పడ్డాడు చరణ్. ఓ పక్క ఖీఖీఖీ తో గ్లోబల్ స్టార్ గా ఇంటర్నేషనల్ లెవెల్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న చరణ్ ఆర్.ఆర్.ఆర్ తర్వాత చేసిన ఆచార్య డిజాస్టర్ అవడం షాక్ ఇచ్చింది. ఆ సినిమా ఫెయిల్యూర్ లో తప్పెవరిది అన్నది పక్కన పెడితే సినిమా మెగా ఫ్యాన్స్ ని భారీగా డిజప్పాయింట్ చేసింది. ప్రస్తుతం శంకర్ డైరెక్షన్ లో గేమ్ చేంజర్ సినిమా చేస్తున్నాడు చరణ్. దిల్ రాజు బ్యానర్ లో భారీ బడ్జెట్ తో ఈ సినిమా వస్తుంది.గేమ్ చేంజర్ విషయంలో శంకర్ ప్లానింగ్ ఏంటన్నది అసలు అర్థం కావట్లేదు. సినిమా కొన్నాళ్లుగా షూటింగ్ జరుపుకుంటున్నా ఇప్పటివరకు సినిమా నుంచి ఆ టైటిల్ గ్లింప్స్ తప్ప మరో టీజర్ వదల్లేదు. సినిమా ఈ ఇయర్ రిలీజ్ అవుతుందా నెక్ట్ ఇయర్ వస్తుందా అన్నది కూడా తెలియట్లేదు. గేమ్ చేంజర్ విషయంలో చిత్ర యూనిట్ చేస్తున్న ఈ విషయాల పట్ల మెగా ఫ్యాన్స్ అప్సెట్ లో ఉన్నారు. ఈమధ్య స్టార్ హీరోల సినిమాలు షూటింగ్ స్టార్ట్ అయిన డేట్ నుంచే ప్రమోషన్స్ స్టార్ట్ చేస్తున్నారు. సినిమాపై బజ్ పెంచేలా ప్రతి పది రోజులకు ఒక అప్డేట్ ఇస్తున్నారు.మరి ఈ టైం లో గేమ్ చేంజర్ మేకర్స్ ఏం చేస్తున్నారు. సినిమా గురించి ఎలాంటి ప్రమోషన్స్ చేయకుండా ఎందుకు లేట్ చేస్తున్నారు అన్నది తెలియాల్సి ఉంది. గేమ్ చేంజర్ నిర్మాత దిల్ రాజు మాత్రం ఈ సినిమా పక్కా కమర్షియల్ మీటర్ లో వస్తుందని. పాన్ ఇండియా రేంజ్ లో సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ అవుతుందని నమ్మకంగా చెప్పారు. ఈ సినిమాతో శంకర్ మరోసారి తన సత్తా చాటుతారని శంకర్ సినిమా రేంజ్ ఏంటో గేమ్ చేంజర్ ప్రూవ్ చేస్తుందని అన్నారు.

# రామ్ పెళ్లిపై పెదనాన్న ఏమన్నారంటే!



బడా నిర్మాత ఫ్యామిలీ నుంచి సినిమాల్లోకి వచ్చి.. చిన్న వయసులోనే యాక్టింగ్ డ్యాన్స్ ఫైట్స్ అన్నింటికీ మించి హ్యాండ్సమ్ లుక్స్తో ఆకట్టుకున్నాడు ఎనర్జిటిక్ స్టార్ రామ్. కెరీర్ ఆరంభంలోనే ఎన్నో హిట్లను ఖాతాలో వేసుకున్న అతడు.. ఏమాత్రం వెనక్కి తిరిగి చూడకుండా దూసుకుపోతోన్నాడు. ఈ మధ్య కాలంలో ఎన్నో వైవిధ్యమైన చిత్రాలను చేస్తూ వస్తున్నాడు.కెరీర్ పరంగా సత్తా చాటుతోన్న రామ్ పోతినేని పెళ్లి గురించిన వార్తలు చాలా కాలంగా ఇండస్ట్రీ వర్గాల్లో వైరల్ అవుతోన్నాయి. ముఖ్యంగా అతడు ఓ అమ్మాయితో ప్రేమలో ఉన్నాడని ఆమెనే పెళ్లాడబోతున్నాడని ఆ మధ్య ప్రచారం జరిగింది. రెండు రోజుల క్రితమేమో రామ్ పెద్దలు కుదిర్చిన వివాహం చేసుకోబోతున్నాడని టాక్ నడిచింది. దీంతో అతడి ఫ్యాన్స్ డైలామాలో పడ్డారు.టాలీవుడ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని పెళ్లికి సంబంధించి వస్తున్న వార్తలపై క్లారిటీ కోసం కొందరు మీడియా ప్రతినిధులు.. తాజాగా అతడి పెదనాన్న ప్రముఖ నిర్మాత స్రవంతి రవి కిశోర్తో మాట్లాడినట్లు తెలిసింది. అసలు రామ్ పెళ్లి వార్తలు నిజమేనా కాదా అన్న దానిపై స్పందించాల్సిందిగా వాళ్లు కోరగా.. రవి కిశోర్ పెళ్లి వార్తలను ఆయన ఖండించారని సమాచారం.అంతేకాదు 'ఒకవేళ రామ్కు పెళ్లి కుదిరినా.. డేట్లు ఏమైనా ఫిక్స్ చేసుకున్నా మేమే అధికారికంగా ప్రకటిస్తాం. దీనిపై ఎవరూ పుకార్లను ఊహాగానాలను వ్యాప్తి చేయాల్సిన అవసరం లేదు. ప్రస్తుతానికి అతడి కోసం ఏ అమ్మాయిని ఫిక్స్ చేయలేదు. ఇప్పుడు రామ్ బోయపాటి సినిమా చేస్తున్నాడు. దీని తర్వాత కూడా అతడి లైనప్ చాలా బాగానే ఉంది' అని రవి కిశోర్ స్పష్టం చేసినట్లు తెలిసింది.ఇదిలా ఉండగా.. ప్రస్తుతం రామ్ పోతినేని.. మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీనుతో సినిమా చేస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ శరవేగంగా సాగుతోంది. మరికొద్ది రోజుల్లోనే ఇది కంప్లీట్ అవుతుంది. ఆ వెంటనే అతడు పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో 'డబుల్ ఇస్మార్ట్' అనే మూవీ చేయబోతున్నాడు. వీటితో పాటు మరికొందరు దర్శకులతోనూ రామ్ చర్చలు జరుపుతునట్లు టాక్ వినిపిస్తోంది.

# మహేశ్కు శ్రీలీల షాక్.. ఆ యాక్టర్ కూడా!



సూపర్ స్టార్ మహేశ్ బాబు నటిస్తోన్న తాజా చిత్రమే 'గుంటూరు కారం'. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ సినిమాను తెరెక్కిస్తున్నాడు. దాదాపు పన్నెండేళ్ల విరామం తర్వాత వీళ్లిద్దరి కాంబోలో మూవీ వస్తుండడంతో దీనిపై హైప్ భారీగా ఏర్పడింది. అందుకు అనుగుణంగానే దీన్ని ఏమాత్రం పరిమితులు పెట్టుకోకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు.దర్శకుడిగా కెరీర్ను మొదలు పెట్టినప్పటి నుంచి ప్యూర్ ఫ్యామిలీ స్టోరీలపైనే ఫోకస్ చేసిన త్రివిక్రమ్.. మహేశ్ బాబు కోసం మాత్రం ఊరమాస్ స్టోరీని రెడీ చేశాడు. గతంలో ఎన్నడూ చూడని మాస్ కోణంతో 'గుంటూరు కారం' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఇటీవలే విడుదలై గ్లింప్స్ వీడియోతో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. దీంతో అంచనాలను కూడా అమాంతం పెంచేశారు.ఇక 'గుంటూరు కారం' మూవీకి సంబంధించిన షూటింగ్ ఎప్పుడో ప్రారంభం అయినా.. చాలా బ్రేకులు రావడంతో చిత్రీకరణ సజావుగా సాగడం లేదు. దీనికితోడు గత సోమవారం నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభించాలని అనుకున్నా డేట్స్ ఇష్యూ వల్ల అది సాధ్యపడలేదు. దీంతో ఇప్పుడు ఈ మూవీ షూటింగ్ను జూన్ 20వ తేదీ నుంచి పున: ప్రారంభించాలని ప్లాన్ చేసుకున్నారు.జూన్ 20వ తేదీన కొత్త షెడ్యూల్ ప్రారంభించాలని భావిస్తోన్న మహేశ్ బాబు అండ్ టీమ్కు ఇద్దరు ఆర్టిస్టులు షాకిచ్చినట్లు తాజాగా ఓ న్యూస్ వైరల్ అవుతోంది. అందులో ఒకరు బిజీ హీరోయిన్గా మారిపోయిన శ్రీలీల కాగా.. మరొకరు ప్రకాశ్ రాజ్ అని సమాచారం. వీళ్లిద్దరూ తమ తమ సినిమాలతో బిజీగా ఉండడం వల్ల ఈ మూవీ షూట్లో పాల్గొనేది సస్పెన్స్గా మారిందట. అదే జరిగితే ఈ సినిమా షూటింగ్ మళ్లీ వాయిదా పడే చాన్స్ ఉంది.మహేశ్ బాబు – త్రివిక్రమ్ కాంబినేషన్లో రూపొందుతోన్న 'గుంటూరు కారం' సినిమాలో పూజా హెగ్డే శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే ఇందులో ప్రకాశ్ రాజ్ జగపతి బాబు సహా చాలా మంది పేరున్న ఆర్టిస్టులు కీలక పాత్రలు చేస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని రాధాకృష్ణ నిర్మిస్తుండగా.. థమన్ దీనికి సంగీతం ఇస్తున్నాడు. ఈ మూవీ సంక్రాంతికి విడుదల కానుంది.

## నంద్యాల డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్,మరియు కళాశాలల ఫిట్నెస్ లేని బస్సుల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి

విద్యార్థి యువజన సంఘాల....జే. ఏ. సి డిమాండ్



కర్నూల్ ప్రతినిధి జూన్ 17 వి బారే న్యూస్స్కూల్ కాలేజీలబస్సులకు ఇరుపక్కల కిటికీల దగ్గర గ్రీవెల్స్ ఏర్పాటు చేయాలని నంద్యాల ఆర్టీవో .శివా రెడ్డి వినతి పత్రం అందజేసిన విద్యార్థి యువజన సంఘాల జే. ఏ. సి నాయకులు ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ,విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు,, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు వేణుమాధవ్ రెడ్డి,,ఎఖీూా డివిజన్ కార్యదర్శి లోకేష్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ మరియు కళాశాలల యాజమాన్యాలు నడుపుతున్న బస్సులకు ప్రభుత్వం సూచించిన నిబంధనలను తుంగలో తొక్కుతూ ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అలాగే బస్సు ఫీజు అని చెప్పి అధిక మొత్తంలో స్కూల్ యాజమాన్యాలు వసూళ్లకు పాల్పడుతున్నారని బస్సులు తో పాటు మ్యాక్సీ క్యాబ్లు ప్రైవేట్ ఆటోలు ట్రావెల్ బస్సులు నడుపుతూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని నంద్యాల ఆర్టీవో గారికి వినతి పత్రం ఇచ్చి వారు విన్నవించడం జరిగింది ప్రభుత్వం సూచించిన నిబంధనలో ఒకటే రెండో తప్ప ఏవి అనుసరించట్లేదని వారు తెలియజేశారు ఇప్పటికైనా ఆర్టీవో అధికారులు స్పందించి బస్సులు తనిఖీలు నిర్వహించి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని వారు కోరారు లేనియెడల ఆర్టీవో ఆఫీస్ ముందు ధర్నాలు చేపడతామని వారు హెచ్చరించారు అనంతరం ఆర్టీవో గారు మాట్లాడుతూ ఫిట్నెస్ లేని బస్సులను వెంటనే గుర్తించి స్కూల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## సోమవారం (రేపు) నుండి వచ్చే మంగళవారం వరకు శ్రీ మహా గౌరీ అమ్మవారి వారాహి నవరాత్రులు.

కర్నూలు జూన్ 17 విభారె న్యూస్.సోమవారం నుండి వచ్చే మంగళవారం వరకు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ మహాగౌరీ అమ్మవారి (ఆషాఢ మాస)వారాహీ నవరాత్రులు (గుప్త నవరాత్రులు) జరుగును. ఈ వారాహీ అమ్మవారు శ్రీ లలితా మహాత్రిపుర సుందరి దేవి యొక్క సర్వ సైన్య అధ్యక్షురాలు. ఈ దేవిని వార్తాళి దండనాథ, పంచమి మొదలైన నామాలతో అర్చిస్తారు.ఈ వారాహీ అమ్మవారు శ్రీలలితా దేవి యొక్క ఆజ్ఞాచక్ర స్థానం నుండి ఆవిర్భవించినది. ఆషాఢ మాసంలో ఈ వారాహీ అమ్మవారి ఆరాధన వలన భక్తులకు గొప్ప రక్షణ శక్తి లభిస్తుంది. ఈమె యొక్క అనుష్ఠానం, అర్చన, హోమాల వలన జీవితంలో ఎదురైయ్యే సమస్త కష్ట, నష్టాలు శతృ, రుణ, రోగ బాధలు, న్యాయసంబంధ, భూసంబంధ సమస్యలు తొలిగిపోతాయి. అమ్మవారు గొప్ప క్రియాశక్తి స్వరూపిణి కావున పాడి పంటలను సమృద్ధిగా అనుగ్రహిస్తుంది. ఈ అమ్మవారి అర్చన అనుష్ఠానము రాత్రి సమయములో చేయుట సంప్రదాయం శ్రీ విద్యా సంప్రదాయంలో అమ్మవారి,అర్చన అనుష్ఠానమునకు విశేష స్థానము ఇవ్వబడినది. కావున భక్తులు నవరాత్రులలో పాల్గొని అమ్మవారి అనుగ్రహమునకు పాత్రులు కాగలరు.ఈ తొమ్మిది రోజులు ఉదయం 9.30 గం లకు లలితా సహస్ర నామార్చన రాత్రి 6.30 నుండి 8.00 గం ల వరకు వారాహీ సహస్ర నామార్చన జరుగును. 9 రోజుల పూజకు- 300/-సంప్రదించవలసిన నెం డి.లక్ష్మీనరసింహ శర్మ. 8008774086 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777

## నేను జేష్ఠ అమావాస్య సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో చండీ హోమం.

కర్నూలు జూన్ 17 విభారె న్యూస్.నేడు జ్యేష్ఠ అమావాస్య సందర్బంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఉదయం 9 గం లకు నవగ్రహ,లక్ష్మీ గణపతి, మూల మంత్ర సహిత చండీహోమం నిర్వహించబడును.ఈ చండీహోమం చేసుకోవటం వలన సమస్త శతృ,రుణ, రోగ,బాధలు తొలగి సకల కార్య జయం కలుగుతుంది. అమ్మవారి అనుగ్రహం వలన ఆయురారోగ్య ఐశ్వర్యములు సిద్ధించి చండీ పరదేవత అనుగ్రహం కలుగుతుంది. హోమం ప్రధానంగా :- 4000/- సంకల్పం:-116/- సంప్రదించవలసిన నెం: డి.లక్ష్మీనరసింహ శర్మ:8008774086 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్:8896123777.

## అన్న ప్రసాద వితరణకు విరాళం అందించిన హైదరాబాద్ వాస్తవ్యులు.

శ్రీశైలం జూన్ 17 విభారె న్యూస్.మల్లన్న దేవాలయంలో దర్శన అనంతరం స్వామి వారి భక్తులకు ప్రతినిత్యం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమమునకు గాను హైదరాబాదు వాస్తవ్యులు మదిపడిగే నరేష్ గౌడ్ రు.1,00,116 లను విరాళంగా అందజేశారు.వారికి దేవస్థానం వారు స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి లడ్డు ప్రసాదమును అందజేసి సర్టిఫికెట్,స్వామి అమ్మవార్ల చిత్రపటం ను అందజేశారు.

# జూలై 15 కు ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి...



కర్నూలు ప్రతినిధి, జూన్ 17 (విభారే న్యూస్- జూలై 15 నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని టెలి కాన్ఫరెన్స్లో మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శనివారం ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్లతో ఇళ్ళ నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పనుల అమలు పై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం నాడు స్టేజ్ కన్వర్షన్ పనులలో జీరో పురోగతి సాధించిన నందవరం, గూడూరు రూరల్, కొసిగి, కౌతాళం ఎంపిడిఓ లతో మాట్లాడుతూ ఇచ్చిన లక్ష్యాలు తక్కువ ఉన్నప్పటికీ కూడా జీరో పురోగతి సాధించడం ఏంటని నందవరం, గూడూరు రూరల్ ఎంపీడీవోలను కలెక్టర్ ప్రశ్నించారు. సాధించాల్సిన లక్ష్యాలు ఎక్కువగా ఉన్న కొసిగి, కౌతాళం మండలాలు కూడా జీరో పురోగతి సాధించడం ఏంటని కొసిగి, కౌతాళం

### జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

ఎంపిడిఓల మీద కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇచ్చిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. సాధించాల్సిన లక్ష్యాలు ఎక్కువగా ఉన్న కొసిగి, కౌతాళం, మంత్రాలయం, వెల్దుర్తి, కర్నూల్ అర్బన్ మండలాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి తీసుకొని వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జునుడుని కలెక్టర్ ఆదేశించారు. కొసిగి, కౌతాళం, మంత్రాలయం మండలాలు సందర్శించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ నారాయణని ఆదేశించారు.గత నాలుగు రోజులలో 4 కూడా స్టేజ్ కన్వర్షన్ చేయని సి.బెలగల్, పెద్దకడుబూరు ఎంపిడిఓలతో అదే విధంగా బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లీటెడ్ స్థాయి కి సంబంధించి పురోగతి సాధించని చిప్పగిరి,కోడుమూరు, ఆలూరు అసిస్టెంట్ ఇంజనీర్స్ తో మాట్లాడుతూ ప్రతి రోజూ స్టేజ్ కన్వర్షన్ లో పురోగతి సాధించాలని, జూన్ 30 నాటికి బిబిఎల్ స్థాయిలో ఉన్న ఇళ్ళ నిర్మాణాలు బిఎల్ స్థాయికి తీసుకొని వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను, అసిస్టెంట్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ మొబిలైజేషన్ లో తక్కువ శాతం నమోదు చేస్తున్నారని, అత్యంత తక్కువ శాతం నమోదు చేసిన దేవనకొండ, కృష్ణగిరి, ఎమ్మిగనూరు మండలం ఎంపిడిఓలు 100 శాతం నమోదు చేయాలని 100 శాతం కంటే తక్కువ ఎప్పుడు కూడా నమోదు అవ్వకూడదని డ్వామా పిడి ని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించిన శాంక్షన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. టెలికాన్ఫరెన్స్లో హౌసింగ్ పిడి, డ్వామా పిడి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శర్మ కుటుంబం పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షిస్తాం.

- హామీ ఇచ్చిన ఎర్రకోట చెన్నకేశవరెడ్డి.



ఎమ్మిగనూరు జూన్ 17 విభారె న్యూస్.స్థానిక కోర్టు రోడ్డులో గల శర్మ కుటుంబం పై ముస్లిం కుటుంబ సభ్యులు గత కొద్ది రోజుల క్రితం దాడి చేశారు. శర్మ భార్య ఉదయం ఇంటి పని చేయుచుండగా వెనక నుండి వచ్చి ఆమెను తోసి ఆసుపత్రి పాలు చేశారు. శర్మ కుటుంబ సభ్యులు ముస్లిం కుటుంబ సభ్యులపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టారు. శర్మ కుటుంబం తరఫున స్థానిక బ్రాహ్మణ సంఘ సభ్యులు శనివారం ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయనకు తెలియజేశారు. అందుకు ఎమ్మెల్యే వెంటనే స్పందించి శర్మ కుటుంబం పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అందుకు బ్రాహ్మణ సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేశారు.

# ఎస్ఎన్ఎస్ పాఠశాలలో జగనన్న విద్యా కానుక ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి.

ఎమ్మిగనూరు జూన్ 17 విభారె న్యూస్.పట్టణంలోని శ్రీ నీలకంఠశ్వర స్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థిని,విద్యార్థులకు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ జగనన్న నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడుల రూపు రేఖలు మార్చడమే కాకుండా పిల్లలు బాగా చదవాలంటే వారికి పౌష్టిక ఆహారం కూడా అవసరమని అందుకోసం బడులలో మధ్యాహ్నం భోజనం మెనూ కూడా మార్చడం జరిగింది.ప్రతి పేద విద్యార్థికి అండగా ఉంటూ ప్రతి విద్యార్థికి బూట్లు,పుస్తకాలు, బ్యాగులు ఉచితంగా ఇస్తున్నామని,పేదవారు ఎవరు చదువుకు దూరం కాకూడదు అనే ఉద్దేశ్యంతో అమ్మబడి ప్రవేశపెట్టి పేదల పిల్లల రూపురేఖలు మారుస్తున్నారు మన జగనన్న ప్రతి విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడాలి అని ఇంగ్లీష్ మీడియం కూడా ప్రవేశ పెట్టడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కో ఆపరేటివ్ స్టోర్ చైర్మన్, నాయకులు, ఎం.ఇ.ఓ, పాఠశాల ఉపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజగోపుర నిర్మాణం కొరకు విరాళం అందజేసిన ఆదోని వాస్తవ్యులు.

కౌతాళం జూన్ 17 విభారె న్యూస్.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపురం నిర్మాణం కొరకు ఆదోని వాస్తవ్యులు కమ్మ వీరసేన,కమ్మ ఝాన్సీ వారు రు.1,00,101/- ఆన్లైన్ ద్వారా విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్ మరియు శ్రీ స్వామి వారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో అర్చకులు లోకరాజ్ స్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



## కే.తిమ్మాపురం మారెమ్మ గుడి హుండీ చోరీ.

3 లక్షలు ఉండవచ్చునని గ్రామస్థులు అభిప్రాయం

.ఇంటి దొంగలే చోరీ చేసి ఉండవచ్చు

.గ్రామస్థుల అనుమానం.పోలీసులకు ఫిర్యాదు.

ఎమ్మిగనూరు జూన్ 17 విభారె న్యూస్.ఎమ్మిగనూరు మం కే తిమ్మాపురం లో మారెమ్మ దేవాలయం లో హుండీ చోరి కి గురైంది.శుక్రవారం రాత్రి మారెమ్మ గుడి లో సీసీ కెమెరా వైర్లు తొలగించి గర్భగుడిలో ఉన్న హుండీ ని బయటకు తెచ్చి పగులగొట్టారు దొంగలు. ఈ చోరి ఇంటి దొంగల పనై ఉండవచ్చునని గ్రామస్తులు అనుమానిస్తున్నారు.3 నెలల నుండి హుండీ నుండి డబ్బులు బయటకు తీయలేదని దాదాపు 3 లక్షలు వరకు ఉన్నట్లు గ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారు. చోరి జరగడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కే తిమ్మాపురం గ్రామానికి చెందిన పలువురు అనుమానితుల పేర్లు పోలీసులకు చెప్పారు. వారిని విచారిస్తే హుండీ చోరి గుట్టు బయటకు వస్తుందని చెబుతున్నారు. మారెమ్మ గుడి లో మరోసారి హుండీ దొంగతనం జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.ఎమ్మిగనూరు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## నేడు అమావాస్య సందర్భంగా శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామికి సిందూరార్చన.



కర్నూలు జూన్ 17 విభారె న్యూస్.నేడు అమావాస్య సందర్భంగా మన కర్నూలు సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామికి శత్రు నివారణ, బాలగ్రహ దోష నివారణ, శని గ్రహ దోష నివారణ, బుద్ధి,బలం,యశో,ధైర్యం, కార్యసిద్ధి, కొరకు ఉదయం 10 గంటలకు సింధూరార్చన జరుగును. పూజలో పాల్గొన్న భక్తులకు ఆంజనేయ స్వామి డాలరు సింధూరం ప్రసాదంగా ఇవ్వబడును.రుసుము 250-/ సంప్రదించవలసిన నెంఅశోక్ కుమార్ ఆచార్యులు 9032577369.దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్:8896123777.

## రేపు(సోమవారం) రాహుల్ గాంధి జన్మదినోత్సవ కార్యక్రమము.



కర్నూలు జూన్ 17 విభారె న్యూస్. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కళా వెంకట్రావు భవనం నందు సోమవారం ఉదయం 10:30 గంటలకుభారతీయుల ఆశాకిరణం అఖిల భారత కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ పుట్టినరోజుకార్యక్రమము జరుగును.ఈ కార్య క్రమమునకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం సుధాకర బాబు అధ్యక్షత వహించెదరు.ముందుగా పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసిన అనంతరం హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పంచబడును.ఈ కార్యక్రమమునకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గాల ఇన్చార్జీలు,కర్నూల్ సిటీ కాంగ్రెస్ కమిటీ నాయకులు,పార్టీ అనుబంధ సంస్థలైన మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్, సేవాదళ్, కిసాన్ సెల్, డాక్టర్ సెల్, సేవాదళ్, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## కానిస్టేబుల్ కుటుంబానికి తోటి బ్యాచ్ పోలీసుల చేయూత.

- చేయూతనందించిన పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్.

కర్నూలు జూన్ 17 విభారె న్యూస్.2011 బ్యాచ్ పోలీసులు స్పందించి ఆదుకోవడం అభినందనీయం జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్.2 లక్షల 87 వేల నగదు బాధిత కానిస్టేబుల్ షేక్ అన్సర్ భాషా కుటుంబానికి అందజేత. జిల్లా పోలీసు శాఖ లో 2011 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ ఎస్.అన్సర్ భాషా కర్నూలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ లో ఉంటూ డిప్యూటేషన్ పై కర్నూలు జిల్లా పంచాలింగాల ఎస్ ఈ బి చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తూ గత నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈ సంధర్భంగా తమ తోటి కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచి ఆదుకునేందుకు 2011 బ్యాచ్ పోలీసులు తమ వంతు సహాయంగా సేకరించిన మొత్తం రూ. 2 లక్షల 87 వేల నగదును శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ చేతుల మీదుగా షేక్ అన్సర్ భాషా భార్య షేక్ సన అఫ్రీన్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో 2011 బ్యాచ్ పోలీసులు, షేక్ అన్సర్ భాషా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190